ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★ ★ ★ Telephones 74212 74343

సంవత్సరం 16
సంచిక 199

విజయవాడ జనవరి 21, 1976 బుధవారం

6 పేజీలు
25 పైసలు

"మీకు పైసా ఖర్చు లేదు !!!"

[illegible] వ్యక్తి తరిగి జీవనంలో ఒక చిన్న పాతలని [illegible] 5000 [illegible] సంతృప్తిగా వస్తుంది. కనుక మీగా చేయవలసినదంతా [illegible] ప్యాకెట్ పోస్టాజీ [illegible] పద్యములు [illegible] ఆరోగ్య మంతులు దేనిని [illegible] వ్యక్తి గురించి మీరు తెలిసికోవలసి ఉన్నారా! అయితే మీ చిరునామా మాకు పంపినచో తెల్పుదము. పూర్తిగా [illegible] (మీకు పైసా ఖర్చులు కూడ లేకుండ) ఆ మహావ్యక్తిని గురించి తెలిపే ఒక అందమైన పుస్తకాన్ని మీకు పంపుతాము. నేడే వ్రాయండి

ఫార్ కార్నర్స్, పోస్టుబాక్సు 315 విజయవాడ-2.
FAR CORNERS.

PHILIPS

ఫిలిప్స్ బల్బులు

సాదా బల్బులు, అల్ట్రాంటా బల్బులు, సాదా ట్యూబులైట్లు, రిఫ్లెక్టా ట్యూబులు, డెకరేషన్ బల్బులు, రిఫ్లెక్టా బల్బులు మెర్క్యురీ బల్బులు బ్లైండెడ్ బల్బులు (చోక్ లేకుండా వెలిగేవి) హాలోజన్ లాంపులు ఇంకా ఎన్నో రకాల బల్బులు.

డిస్ట్రిబ్యూటర్స్:
సోనోవిజన్, ఏలూరురోడ్. విజయవాడ-2.

మొత్తం రాష్ట్రంలో రిక్షా కార్మికుల లైసెన్సుల పద్ధతి రద్దుకు ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జనవరి 20— లక్ష్యంలో రిక్షాకార్మికులకు లైసెన్సింగ్ పద్ధతిని రద్దు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

నేడిక్కడ కాబినెట్ సమావేశం అనంతరం విలేకరులకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సమావేశ వివరాలను తెలియజేస్తూ ఈ విషయం చెప్పారు.

ఈ నిర్ణయం వల్ల లక్షలాది రిక్షా కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని, ముఖ్య దళారీల దోపిడీ అంతమౌతుందని ఆయన అన్నారు

ఇందువల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుందని అడిగిన ప్రశ్నకు, ఇటువంటి పర్యవసానం పేదప్రజలకు ప్రయోజనం కలిగితే, నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్క చేయదని శ్రీ రావు చెప్పారు.

రిక్షా తొక్కుతూ గిరిగనూడు ఎవరైనా యిబ్బందులు పొందితే రిక్షా పెట్టుకోవచ్చు నన్నారు.

అయితే, రిక్షాల పరిస్థితి తనిఖీ అప్పుడు కొనసాగుతూనే వుండుందని ఆయన చెప్పారు.

రిక్షా లైసెన్సు ఇప్పుడు కొన్ని ప్రాంతాలలో ఒక వెయ్యి రూపాయలు, అందులగ రాలలో 15 వందల రూపాయలకు అమ్ముతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆక్ట్రాయ్ పన్ను విధించే ప్రతిపాదన లేదు

ఆక్ట్రాయ్ పన్ను ప్రవేశపెట్టే ప్రతిపాదన లేదని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే ఆక్ట్రాయ్ పన్ను స్థానంలో ప్రత్యామ్నాయాల విషయం ప్రభుత్వం ఎరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆక్ట్రాయ్ పన్ను స్థానంలో ఇతర రాష్ట్రాలు అనుసరించిన కొత్త పన్నుల పద్ధతులు దృష్ట్యా ప్రత్యామ్నాయాల విషయం ఆలోచించడం జరుగుతుందని శ్రీ వెంగళరావు వివరించారు.

ఆక్ట్రాయ్‌పన్ను స్థానంలో ప్రత్యామ్నాయాలు పరిశీలనలో వున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనానికి బిల్లు

లోక్‌సభలో పటుపురి మన్నెరు

న్యూఢిల్లీ జనవరి 20— స్మగ్లర్లు అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకొనడానికి ఉద్దేశించిన బిల్లును లోకసభలో పటుపురి మన్నెరు సుంది పూర్తి మద్దతు లభించింది.

ఈ బిల్లు స్మగ్లింగ్ నిరోధానికి విదేశీ మారకద్రవ్యాన్ని అక్రమమార్గాలద్వారా సంపాదించడంపై నిరోధించడానికి ఉపయోగపడుతుందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఈ బిల్లును తరచు ఇష్టంగా చేసాడు కక్షిసుంది తప్పించుకొనకుండా నిరోధించే విధంగా ఈ బిల్లులోని నిబంధనలను రూపొందించినట్లు శ్రీ ముఖర్జీ చెప్పారు.

రాష్ట్రంలో రాబీ వరి సాగు భూమి పూర్వంకంటె ఎక్కువ

తగ్గినట్టు వచ్చిన వార్తలకు ముఖ్యమంత్రి ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జన. 20 — రాష్ట్రంలో రాబీ వరి సాగు భూమి తగ్గినట్టు [illegible] వార్తలను ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు లేక ఎద్దేశించారు.

ఇక్కడ ఫైయర్ అంతలో మాట్లాడుతూ ఈ సంవత్సరం రాబీ వరి సాగు కనీసం 25 లక్షల ఎకరాలలో చేయడం జరుగుతుందని. ఈ సంవత్సరం తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని అన్ని చెరువులు క్రింద రెండవ పంట వేయడానికి వీలు కలిగినందున లోగడ సంవత్సరాల కంటే ఈ సంవత్సరం రాబీ సాగు భూమి తప్పనిసరిగా ఎక్కువగా వుండుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సంవత్సరం చెరువులకింద నీరు వుంది.

కృష్ణా డెల్టా క్రింద కృష్ణ, గుంటూరు జిల్లాలలో రాబీ సాగుభూమి తగినవిషయం గురించి అడిగినప్పుడు, తనదగ్గర లెక్కలు లేవని. అయినా, ఈ రెండు గోదావరి జిల్లాలలోను రెండవ పంట సాగుభూమి పెరిగి లేకుండా పోయిందంటూ చెలరేగుతున్న వార్తలు అతిశయోక్తులతో కూడినవని ఆయన పేర్కొన్నారు.

దేశంలో రెండు వార్షిక వ్యవస్థ నిర్మాణానికై శ్రీ ఎస్. కె. పాటిల్ చేసిన సూచనను విలేకరులు ఆయన దృష్టికి తేగా అటువంటి యత్నాలకు ఇది తగిన సమయం కాదని ఆయన పేర్కొన్నారు.

గుజరాత్‌లో అన్ని పార్టీలకు స్వేచ్ఛ

ముఖ్యమంత్రి శ్రీ పటేల్ వెల్లడి

మద్రాసు, జనవరి 20— గుజరాత్‌లో ప్రతిపక్షాలకు వాక్స్వాతంత్ర్యం, కార్యక్రమాలు స్వేచ్ఛగా జరుగుతున్నవని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ దాదాభాయ్ పటేల్ నేడు వెల్లడించారు.

స్వర్గీయ కామరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించే నిమిత్తం ఇక్కడకు వచ్చిన సందర్భంలో విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం వెల్లడించారు. గుజరాత్‌లో కాంగ్రెసు కార్యకర్తలకు భద్రత లేకుండా పోయిందంటూ చెలరేగుతున్న వార్తలు అతిశయోక్తులతో కూడినవని ఆయన పేర్కొన్నారు.

లెబనాన్‌లో తీవ్ర కల్లోల పరిస్థితి

ప్రజ్వలన : కాల్పుల విరమణకు కొత్త యత్నం వైఫల్యం

బీరూట్, జనవరి 20— లెబనాన్‌లో కాల్పుల విరమణకు కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందం కూడా దాదాపు చెదిపోవడానికి ప్రేలుడులు, కాల్పులు జరగడంతో భగ్నమైపోయింది.

సోమవారంనాడు కాలిపోతున్న ముస్లిం వివాసాలనుంచి నల్లని పొగ మేఘం బీరూట్ నగరాన్ని క్రమ్ముకున్నది. ఈ సంఘర్షణలలో 110 మంది అసువులు బాసినట్టు పోలీసులు తెలియజేశారు.

సిరియా సహాయంతో కొత్త కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించాడు కాని, అదికూడా పిచ్చిస్థితి కొనసాగింపే లెబనాన్‌లో పరిస్థితి మరింత విషమించింది.

గుజరాత్‌లో జనవరి 30 నుంచి ఫిబ్రవరి అయిదవ తేదీ వరకు అన్ప్యోక్తా పక్షాలన్నిటికి విజ్ఞప్తి చేసినట్టు గాంధీనగర్ వార్త.

"మీసా" సవరణకు మరొక బిల్లు లోకసభలో ప్రతిపాదన

ఒక వ్యక్తి అరెస్టుకుగల కారణాలను కోర్టుకు వెల్లడించకుండా ప్రభుత్వానికి అధికారాలు

న్యూఢిల్లీ జనవరి 20— అంతరంగిక భద్రతాచట్టాన్ని మరింత సవరించడానికి ఉద్దేశించిన మరో బిల్లును నేడు లోకసభలో హోం శాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. హెచ్. మొహిసిన్ ప్రతిపాదించారు.

అంతరంగిక భద్రతాచట్టం క్రింద ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు అందుకుగల కారణాలను కోర్టులో ప్రభుత్వం వెల్లడించవలసిన అవసరం లేకుండా చేయడానికి ఈ సవరణ బిల్లు ప్రతిపాదించారు.

వార్తమెంటు సమావేశం ముగిసినతర్వాత కేంద్ర ప్రభుత్వం జారీచేసిన రెండు ఆర్డినెన్సుల స్థానంలో ఈ బిల్లు ప్రతిపాదించారు. అంతేకాకుండా ప్రస్తుత అత్యవసర నిధిలో అంతరంగిక భద్రతా చట్టం అమలులో ప్రభుత్వం ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించడానికి కూడా ఈ బిల్లును ఉద్దేశించారు.

ఈ సవరణ బిల్లు ప్రతిపాదనను ప్రతిపక్షాలవారు వ్యతిరేకించారు అయితే దానిపై ఓటింగు జరుగగా 147-27 ఓటుతో బిల్లు ప్రతిపాదనను లోకసభ అమోదించింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ బిల్లు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ "మీసా"ను దుర్వినియోగం చేసిన సందర్భాలు చాలా కలవని చెప్పారు ఈ బిల్లు క్రింద ప్రభుత్వం ఎన్నో అధికారాలను పొందాలని కోరుతున్నదని ఆయన చెప్పారు పలహా సంఘాలు లేవని. ఈ చట్టం క్రింద అరెస్టు కాబడిన వ్యక్తి, తాను ఎందుకు అరెస్టు అయినది తెలుసుకొనే అవకాశం లేదని ఆయన అన్నారు

అత్యయిక పరిస్థితిలో "ఇటువంటి బిల్లు అనివార్యం" అని శ్రీ మొహిసిన్ చెప్పారు.

మనాను దుర్వినియోగం చేసిన సందర్భాలు లేకపోలేదు. అయితే అరెస్టు అయిన వ్యక్తుల కేసులను అప్పుడప్పుడు సమీక్షించాలన్నది ప్రభుత్వ విధానమని ఆయన చెప్పారు

"మీసాను" దుర్వినియోగం చేసిన సందర్భాలలో రాష్ట్రాల నుంచి తగు సమాచారం కోరే హక్కు ప్రభుత్వానికి కలదని, మీసాను దుర్వినియోగం చేసినట్టు కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడిన కేసులో అతడ్ని రద్దు చేయవలసిందిగా కూడా రాష్ట్రాన్ని ఆదేశించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కలదని ఉపమంత్రి చెప్పారు.

ఛస్నాలా గనిలో నుంచి 10 శవాల వెలికితీత

ఛస్నాలా, జనవరి 20— ఛస్నాలా గనిలో ఇంతవరకు కనుగొన్న 13 మృతదేహాలలో ఎరిశవాలను బయటికి తెచ్చినట్లు డిప్టీ కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ప్రసాద్ తెలియజేశారు.

నిన్నరాత్రి అయిదు శవాలను నేటి ఉదయం మరి అయిదు శవాలను బయటకు తెచ్చారు.

నేటి మధ్యాహ్నం 11.30 గంటలకు గని మొదటి హోరైజన్ వరకు వెళ్ళినప్పుడు మరొక శవాన్ని శ్రీ ప్రసాద్ కనుగొన్నారు

బయటకు తెచ్చిన శవాలలో ఒకటి ఎవరిదైనది ప్రస్తుతానికి లేదు

అన్వేషణ సాగిస్తున్న ఇంజనీర్లు నిపుణులు కనుగొన్న మూడు శవాలను బయటకు తీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ తో చర్చలు వాయిదా

హైదరాబాద్, జనవరి 20— రాష్ట్ర 1976-77 వార్షిక ప్రణాళికపై ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ మధ్య చర్చలు తిరిగి వాయిదావేయడం నేడిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

చర్చలు ఈ నెల 22 న జరగవలసి వున్నాయి.

లోగడ సంప్రతింపులు 17 వ తేదీన జరుగవలసి వుండగా ప్రణాళిక సంఘం అభ్యర్థనపై 22 వ తేదీకి వాయిదా పడినాయి.

తిరిగి వాయిదావేయడం రాష్ట్రప్రభుత్వానికి లేఖ అందింది. తదుపరి తేదీ ప్రణాళిక సంఘం నేటి లేఖలో పేర్కొనలేదు.

ఆరు ముఖ్యమైన మందుల ధరల తగ్గింపుకు చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 20— లోకసభలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ విధానంపై జరుగు ముఖ్యమైన మందుల ధరలను తగ్గించడానికి తమ మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటున్నట్టు రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథి నేడు లోకసభలో తెలియజేశారు.

ఈ విషయంపై నిర్ణయం చేయడానికి ఈ మధ్య ఒక ప్రతిపాదనను త్వరలో కేంద్ర క్యాబినెట్‌కు పంపించడం జరుగుతుందని శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ సేథి చెప్పారు.

మందుల నియంత్రణపై హాథీ కమిటీ సిఫారసులను పూర్తిగా అమోదించడంవల్ల అన్ని మందులపైనా తగ్గవని కొన్నిటి ధరలు తగ్గితే అనేక ముఖ్యమైన మందుల విషయంలో ధరలు పెరుగుతాయని శ్రీ సేథి వివరించారు.

ఈ పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఆ సమస్యను జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

మార్కెట్టులో దొంగ మందులు అమ్ముతుండడం చూడవలసిన బాధ్యత రాష్ట్రాల లేదా డ్రగ్ కంట్రోలర్‌దేనని. అయినా, కేంద్రం కూడా ఈ విషయం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని శ్రీ లక్కప్ప, శ్రీ ఎస్. ఆర్. దామని అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ సేథి చెప్పారు.

లోకం తీరు

"నాన్నోయ్! అర్జంటుగా ఓ గ్లాసు మంచి నీళ్ళు తీసుకు రావాలి పత్రికలో సీరియల్ అయిపోయిందట. అమ్మ దుఃఖం ఆపుకోలేకుండా వుంది!"

షెడ్యూల్డువర్గాల అభ్యర్థులకు ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 20— షెడ్యూల్డు కులాలవారికి, ఇతర వెనుకబడిన కులాలవారికి ఉద్యోగాల విషయంలో రిజర్వేషన్ ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు జరుపవలసిందిగా తాను ఉత్తర్వులు జారీచేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడించారు.

ఈ రిజర్వేషన్ నిబంధనలను ఉల్లంఘించే అధికారులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని స్పష్టంచేసినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం ప్రతినిధివర్గం నేడు ముఖ్యమంత్రిని కలుసుకొని, ఈ వర్గం ప్రజల సమస్యలను గురించి చర్చించిన సందర్భంగా ముఖ్యమంత్రి వారికి విషయాలు వెల్లడించారు

ఇటీవల ప్రాజెక్టు పనుల విస్తరణ పథకంగా జూనియర్ ఇంజనీర్ల ఉద్యోగాలలో అనేక ఖాళీలు వచ్చాయని, షెడ్యూల్డు కులాలకు చెందిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో దాదాపు అందరిని ఈ ఖాళీలలో నియమించడం జరిగిందని ముఖ్యమంత్రి వీరికి తెలియజేశారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులలో తగిన అర్హతలుండకపోవడం లేదా సందర్భాలలో ఎల్. డి. ఇ. లను కూడా జూనియర్ ఇంజనీర్లుగా కొన్ని సందర్భాలలో నియమించడం జరిగిందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రిని నేడు కలుసుకున్న ప్రతినిధివర్గంలో శాసనసభ్యుడు డాక్టర్ లింగయ్య, సంఘం అధ్యక్షుడు శ్రీ సి. రాములు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ జె. వి. రాజు వున్నారు.

అంతర్జాతీయ బౌద్ధ వాఙ్మయమండలి సమావేశానికి జనవరి 19 వ తేదీన కేంద్ర మంత్రి శ్రీ హెచ్. ఎం. త్రివేదీ ప్రారంభించినట్టు బొంబాయి వార్త

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

ఇండో-అమెరికన్ సంయుక్త సంఘం

ఫిబ్రవరిలో ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 20— ఇండో-అమెరికన్ సంయుక్త వ్యాపార సంఘం సమావేశం న్యూఢిల్లీలో ఫిబ్రవరి రెండు నుంచి 4వ తేదీ వరకు జరుగుతుందని రాజ్యసభలో ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి సుశీల రోడిగ చెప్పారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక సహకారం విస్తరణగురించి చర్చింతమన్నట్టు తెలియజేశారు.

భారతీయ జలాలలోకి పాకిస్తానీ ట్రాలర్ ప్రవేశం

ఈ నెల మొదటివారంలో కచ్ ప్రాంతంలో భారతీయ జలాలలోకి పాకిస్తాన్ ట్రాలర్ ఎం.ఎ. బుదా అక్రమంగా ప్రవేశించడానికి గల కారణాలను తెలుసుకొనడానికి భారతప్రభుత్వం యత్నిస్తున్నదని ప్రశ్నకు రాజ్యసభలో ఆర్థిక మంత్రి ప్రణబ్ కుమార్ ముఖర్జీ బదులు చెప్పారు.

పేదలకు న్యాయ సహాయం

పేదలకు సమాజంలో బలహీన వర్గాలకు తగు న్యాయ సహాయం కలుగజేసే నిమిత్తం స్వచ్ఛంద సంస్థ లన్నింటికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయగలదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

హైదరాబాదులో ఇంకో పెద్ద థియేటర్ను నిర్మాణానికి చేయూత ఇవ్వండి.
నాటక కళను ఉద్ధరించండి.

జమున సమర్పించు

సినీతారల సాంస్కృతిక ప్రదర్శన (అందరూ మహిళలే)

రంగస్థల భవన నిర్మాణ సహాయార్థం

శ్రీ పిడతల రంగారెడ్డి
అధ్యక్షులు, సమన్వయ సంఘం

26-1-1976 సోమవారం సాయంత్రం గం. 6-00 లకు
హైదరాబాదు, నిజాం కళాశాల ఆవరణలో

సంగీత, నృత్య, నాటక కార్యక్రమాలు : ప్రఖ్యాత సినీతారలు పాల్గొంటారు.

ఛాయాదేవి చంద్రకళ గిరిజ జమున. జయచిత్ర జయసుధ కాంచన. కళ్యాణి. లత, మంజుల జి. నిర్మల. ప్రభ. ప్రసన్నరాణి. రాజసులోచన రాజశ్రీ రాధాకుమారి, రమాప్రభ. రోజారమణి రాధిక, సూర్యకాంతం. సరోజ
యస్. వరలక్ష్మి. జి వరలక్ష్మి. విజయలక్ష్మి

ముఖ్య అతిథి : శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్.
అధ్యక్షులు : శ్రీ జలగం వెంగళరావు, ముఖ్యమంత్రి.
సమన్వయ సంఘం అధ్యక్షులు : శ్రీ పిడతల రంగారెడ్డి, ఆర్థిక మంత్రి.

ప్రవేశం : రు. 250/-, 100/-, 50/-, 25/-, 10/-.

టిక్కెట్టు దొరకు చోట్లు

1. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ: కళాభవన్, 2 ప్రపంచ తెలుగు మహాసభల స్థలాలు, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, 3, ఆనందం స్వీట్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. 4. తాజమహల్ హోటలు, ఆబిడ్స్, నారాయణగూడ, కోఠి, సికింద్రాబాద్. 5 ఆనందభవన, సికింద్రాబాద్ 6 ద్వారకా హోటల్, హైదరాబాద్ 7. క్వీన్ హోటల్, లకిడికాపూల్, 8 వెంకటేశ్వరలాడ్జి, లకిడికాపూల్. 9 అన్నపూర్ణ హోటల్, గాంధీనగర్ 10 కామత్ హోటల్స్, హైదరాబాద్, సికింద్రాబాద్ 11. ఫతేమైదాన్ క్లబ్. 12. శాంతిలాడ్జి, బాదర్‌మహల్, 13. స్వాగత హోటల్, అబిడ్‌రోడ్ 14. హైదరాబాద్ స్టేట్ ఫెలిం చాంబర్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాద్. 15. హోటల్ స్వరాజ్, చిక్కడపల్లి.

వివరములకు: ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, కళాభవన్, హైదరాబాదు-4 ఫోన్ 84676,



అనంతపూర్: కర్నూలు పరిధి ఇన్చార్జి: జయలక్ష్మి పిక్చర్స్; చిత్తూరు: కృష్ణవేణి పిక్చర్స్; కడప: శ్రీ శివశంకర్ ఏరియా డిస్ట్రిబ్యూటర్స్; మైసూరు: త్రిమూర్తి పిక్చర్స్; ఒరిస్సా & నార్త్ ఇండియా: శ్రీ వెంకటేశ్వర్ పిక్చర్స్, బరహంపూర్.

1976 జనవరి 21 బుధవారం	1976 జనవరి 22 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర పుష్య బ॥ సంతమి: రా॥ 8.57 ఉత్తర: రా॥ 2.34 వర్జ్యం: ఉ॥ 11.02 నుంచి 12 31 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర పుష్య బ॥ షష్ఠి: రా॥ 7.36 హస్త: రా॥ 12.58 వర్జ్యం: ఉ॥ 10.25 నుంచి 11.55 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రెండవ పంట సమస్య

రైతుకు తాను పండించిన దానిపై తగినంత లాభం రాకపోతే, ఆసక్తి ఎంతో కొంత తగ్గుతుంది. గిట్టుబాటు ధర కూడా రాక, నష్టం కలిగితే, పూర్తిగా నిరుత్సాహం కలుగుతుంది. వ్యవసాయంలో ఇది మొదటగా గుర్తించవలసిన సత్యం.

ముఖ్యమంత్రి పెర్కొన్నట్టు రాష్ట్రం మొత్తంలో కాకపోవచ్చుగాని, కొన్ని జిల్లాలలో, ముఖ్యంగా, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలలో ఇప్పుడు ఇంతే జరుగుతున్నట్టు కనిపిస్తున్నది. కనుక ఈ రెండు జిల్లాలలోను రెండవ పైరు వరి సాగు చేసే భూమి విస్తీర్ణం ఈ ఏడాది కొంత తగ్గినట్టు చెబుతున్నారు. ఈ రెండు జిల్లాలలోను నిరుడు అయిదు లక్షల ఎకరాలలో రెండవ పైరు సాగు చేయగా, ఈ ఏడాది అందులో దాదాపు సగమే సాగు కానున్నట్టు తెలుస్తున్నది.

ఇది విచారకరమైన పరిస్థితి. రెండవ పైరుగా వరి చేయడం మనకు సంప్రదాయం కాబోయినా, అధికోత్పత్తిని సాధించే నిమిత్తం ఈ పద్ధతి కొంత సంవత్సరాలుగా అమలులోకి వచ్చింది. ఇరిగేషన్ సౌకర్యాలు పెరగడం, రసాయనికపు ఎరువులు, హెచ్చు దిగుబడి ఇచ్చే వరి రకాల సరఫరా పరపడం నదుపాయాలను ప్రభుత్వం కల్పించడం మొదలైనవాటిని ఉపయోగించుని రైతులు రెండవపంటను ఉత్సాహంతో చేపట్టారు. ఉదాహరణకు ఈ ఏడాది పన్నెండు లక్షల హెక్టారులలో రెండవ పంట సాగు చేయాలని నిర్ణయించింది ఇందుకు సౌకర్యాలవంటి వాటిని కల్పించడం కాక, 30 కోట రూపాయల మేరకు రుణాలను అందజేయడానికి కూడా సంకల్పించింది. అయినా, రెండవ పైరు పట్ల కొన్ని చోట్ల రైతులు నిరుత్సాహంగా వున్నారట.

మొన్న వ్యవసాయశాఖకు చెందిన కొన్ని సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో కొందరు సభ్యులు చేసిన ఫిర్యాదులను బట్టి, ఇతరత్రా వినవస్తున్న విమర్శలను బట్టి, ఈ పరిస్థితికి ముఖ్య కారణం క్రిందటి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం ధరలు పడిపోవడమేనని అనుకోవలసి వస్తున్నది. అంతకు ముందు సీజన్‌లో బాగా పెరిగి రైతులకు ఉత్సాహం కలిగించిన ధరలు క్రిందకు పడ్డ ప్రభుత్వం నిర్ణయించిన లెవి ధరల కంటె కూడా తగ్గిపోయిన మాట నిజం. ఇందువల్ల ఒక దశలో ప్రభుత్వం కలగజేసుకుని లెవీ ధరనే మద్దతు ధరగా ప్రకటించవలసి వచ్చింది కూడా. ఇ తేకాక, ఆహార వాణిజ్య సంస్థ, ఇతర అధికార సంస్థలు మార్కెట్‌లోకి ప్రవేశించి ధాన్యాన్ని కొనుగోలు చేయవలసి వచ్చింది. అయినా, రైతులకు ఈ చర్యల వల్ల పెద్దగా వెసులుబాటు కలిగినట్టులేదు.

మరి రెండు కారణాలు కూడా రైతు దురవస్థకు తోడైనట్టు తోస్తుంది. క్రిందటి ఖరీఫ్ సీజన్‌లో కొన్ని నెలలపాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. పైర్లకు పెక్కుచోట్ల తెగుళ్ళు సోకాయి. దీనితో ఎకరా దిగుబడి తగ్గింది. ఇంతేకాక, వ్యవసాయం ఖర్చులు ఇదివరకటికంటె పెరిగాయి. కూలి రేట్లు, విత్తులు, నీటితీరువ, ఎరువుల ధరలు మొదలైన వాటి పెరుగుదలతో రైతుకు వ్యవసాయం పెనుభారంగా తయారైంది.

ఇటీవల మార్కెట్ ధర తిరిగి కొంత పెరిగిట్టు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ చొక్కారావు తెలియజేశారు. ఇది ముదావహమే కాని, ఈ కొద్దిపాటి పెరుగుదల రైతులకు ఏ మాత్రం ఉత్సాహకరం కాగలదో, చెప్పలేము. లెవీ ధరను పెంచడమన్నది కేంద్రం అనుమతించవలసిన విషయం. అయితే, చిన్న రైతులను, పంట దిగుబడి తగ్గిన వారిని లెవీ నుంచి మినహాయించవచ్చునేమో ఆలోచించవలసి వున్నది. ఇంతేకాక, రైతులకు, ముఖ్యంగా సన్నకారు రైతులకు, చిట్టబడిగా పరపతి సౌకర్యాన్ని ఎక్కువగా కల్పించడం వంటి చర్యలను కూడా ఆలోచించాలి. ఏమైనా, రెండవ పైరు విస్తీర్ణం తగ్గకుండా చూసుకోవడం ముఖ్యావసరం.

సంగ్రహ వార్తలు

మదాసును గుజరాత్ ముఖ్యమంత్రి ఆగమనం

మద్రాసు జనవరి 20— గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ దాబుభాయ్ పటేల్ నేడు బొంబాయి నుంచి ఇక్కడికి వచ్చారు విమానాశ్రయంలో తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ పి రాజారామ్ ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు. నగరంలో శ్రీ పటేల్ ఒక రోజు వుంటారు

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ సమావేశం

మద్రాసు, జనవరి 20— మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘ సమావేశం ఇక్కడ జనవరి 23 నుంచి 28 వ తేదీవరకు జరగనున్నట్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ పి రామమూర్తి ప్రకటించారు.

తమిళనాడులో ప్రజాస్వామ్య శక్తుల పటిష్టతకు దోహదం

మద్రాసు, జనవరి 20—తమిళనాడులో రెండు కాంగ్రెసు పార్టీల ఏకీకరణకు తీసికున్న చరిత్రాత్మకమైన నిర్ణయం రాష్ట్రంలో ప్రజాస్వామ్య శక్తులను పటిష్టంచేసి, పిల్చున్నకర వర్గాలను విస్మరించడానికి దారితయారవుతున్న పిల్చాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా వ్యక్తంచేశారు

కిసింజర్ మాస్కో పయనం

వాషింగ్టన్, జనవరి 20— అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ అంగోలా, కీలక అయుధాల పరిమితి ప్రసంగ రంగం, సహకారాల వుపోలివృద్ధి తదితర సమస్యల గురించి సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నెవ్‌తో చర్చలు జరిపే నిమిత్తం నేడు ఇక్కడి నుంచి బయలుదేరి మాస్కో వెళ్ళారు.

అమెరికా కాంగ్రెసుకు ఫోర్డ్ సందేశం

వాషింగ్టన్, జనవరి 20— అమెరికా కాలో ఈ సంవత్సరంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రెసిడెంట్ ఫోర్డ్ నిన్న రాత్రి కాంగ్రెసు ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఒక సందేశం పంపుతూ, దేశ ఆంతరంగిక పరిస్థితి మెరుగుపడిందని తెలియజేశారు. అయితే, ప్రభుత్వం చేపట్టవలసిన, ప్రజలే పరిష్కరించుకోవలసిన సమస్యలు కొన్ని వున్నాయని ఆయన అన్నారు.

ఈనాటి మన అధ్యాపకుల స్థితికి వారే కారణమా?

విద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులకు తగినంత పని లేదని, వారికి చెప్పవలసిన పాఠాలు ఎక్కువగా వుంటాయని, వారి కిస్తున్న జీతాలు ఎక్కువని— ఇంకా ఇటువంటి అభిప్రాయాలు చాలా మందికి వున్నాయి. ఇవన్నీ ఎంతవరకు నిజం? ఇటువంటి అభిప్రాయాలు కలగడానికి కారణాలు ఏమిటి? చదువుకున్న వారిలో కూడా ఇటువంటి అభిప్రాయాలు ఎందుకు వుండాలి? దీనికంతకు విద్యా విధానంలోనే లోపం వుందా. లేకపోతే ఉపాధ్యాయులలో కూడా వుందా? ఇవన్నీ సమగ్రంగా పరిశీలించడం ఎంతైనా అవసరం.

1959కు పూర్వం విద్యాసంస్థలన్నీ వారానికి అయిదు రోజులు మాత్రమే పనిచేస్తూ వుండేవి. శని, ఆదివారాలు సెలవులు. అన్ని సెలవులు తీసివేస్తే సంవత్సరంలో సుమారు 150 మాత్రమే పనిచేసే రోజులు వుండే వన్నమాట. తరువాత రాధాకృష్ణన్ కమిటీ నిర్ణయం ప్రకారం శనివారం సెలవు తీసివేసే. కాలేజీలన్నీ 180 రోజులు పనిచేయడం జరుగుతున్నది. అయినా సంవత్సరంలో సగం రోజులే కదా వీరందరూ పనిచేసేది అని అనిపించవచ్చు. వారానికి ఏనాలుగైదు గంటలో మాత్రమే పనిచేసే యూనివర్సిటీ ప్రొఫెసర్లకు రెండువేల వరకు జీతం ఎందుకని కొందరు ప్రముఖుల అభిప్రాయం వెలిబుచ్చారు కూడా.

వీటన్నిటిని బట్టి మనకర్థమయ్యే దేమిటంటే 'ఎనిచేయడం' అనే విషయాన్ని దేశ కాల పరిస్థితుల ప్రభావంవల్ల ఒకే కొలతలోకి కొలవలన్నామన్నమాట. విషయ ప్రాధాన్యంలో మిగిలిన లేకుండా వున్నో మార్పులు వస్తున్నాయన్నమాట. ఇది కేవలం సామాన్య మానవుని మధ్య పెట్టడానికి మాత్రమేనా. లేకపోతే ఇటువంటి మార్పులు సమాజ శ్రేయస్సు దృష్ట్యా రావడం తప్పదని నమ్మడంవల్లనా? సర్వ మానవ సమానత్వానికి ఇదన్నమాట నిర్వచనం?

ఒకప్పుడు కాలేజీ అధ్యాపకుడు వారానికి 14 గంటలు పనిచేయాలని యూనివర్సిటీ నిబంధన వుండేది అంటే దాని అర్థం రోజుకు ఏ రెండు మూడు గంటలో మాత్రమే పనిచేసి మిగిలిన కాలం అంతా తన యిష్టవచ్చినట్టుగా వుండమని కాదు 14గంటలు క్లాసులో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని. ఏ పాఠ్యాంశం తీసుకున్నా సరే, ఒక గంటసేపు పాఠం చెప్పడానికి కనీసం రెండు మూడు గంటలైనా 'ప్రిపరేషను' కావలసివుంటుంది.

ఈ పద్ధతిగా ఇప్పుడు ఎంతమంది చేస్తున్నారు అంటే అది వేరే విషయం. అదు చేయవలసిన పనిని సక్రమంగా నిర్వర్తించనివారు ఏ ఉద్యోగాలలో లేరు? అలాగే ఉపాధ్యాయులలో కూడా వారు చేయవలసినపద్ధతిగా పనిచేయని వారు కూడా వున్నారు. అందుచేత ఉపాధ్యాయులు అందరిని సమానంగానే అందించడం సబబు కాదు ఇది ఇలా వుండగా ఈ మధ్య పని గంటలు 14 నుంచి 18కి. ఇంకా 22కు కూడా పెంచడం జరిగింది ఇది ఎంతకష్టంలో కూడిన పనో, నిజంగా పాఠాలు చెప్పడంలో అనుభవం వున్న అధ్యాపకులకే అర్థమవుతుంది కాని ఇతరులకు, ఎంత గొప్ప విద్యావేత్తలయినా అర్థం కాదు.

ఫ్యాక్టరీలో పనిచేసే వ్యక్తి దాని ఆవరణలో నుంచి బయటికి వచ్చిన తరువాత తన పని గురించి ఇంతకంటె మాత్రం ఆలోచించవలసిన పని లేదు ఆలాగే బ్యాంకులలో, ఆఫీసులలో పని చేసే చాలా మంది వ్యక్తులు. ఇటువంటివారితో అధ్యాపకులు పనిచేస్తున్న గంటలకాలం పోల్చి చూడడం ఎంతమాత్రం సమంజసం కాదు. వ్యాయం కాదు అధ్యాపకుడు జీవితాంతంవరకు విద్యార్థే అలా వుండని అధ్యాపకుడు ఆ పనికి అర్హుడే కాడు. రోజు రోజుకు పెరిగిపోతున్న విజ్ఞానాన్ని అవగాహన చేసుకుంటూ దాన్ని విద్యార్థులకు అందచేస్తూ, ముందుకు నాగిపోగలవాడే పరిపూర్ణ అధ్యాపకుడు. అతనిపై బాధ్యత ఎంతైనా వుంది. ఉదాహరణకు ఇదే చదువుకున్నప్పుడు నేర్చుకున్న విజ్ఞానం, కెమిస్ట్రీ, భౌతికశాస్త్రం మొదలైన వాటినే ఇప్పటికీ గ్రామఫోను రికార్డులా చెప్పుకు పోవడం సాధ్యపడుతుందా? అలా చదివేవారు లేరని కాదు ఎక్కువ మంది అలాగేటివారే వుండడం పల్లె బహుశా ప్రజలలో ఇటువంటి అభిప్రాయాలు వుండడానికి దోహదకారి అవుతోందని అంగీకరించవలసి వస్తుంది.

గత ఇరవై సంవత్సరాలలో ప్రపంచంలో అస్థిరంగాలలో అనేకమైన మార్పులు వచ్చాయి, ఇంకా వస్తున్నాయి కూడా. దీని ప్రభావం విద్యార్థుల మీద కూడా ఎంతగానో వుంది విజ్ఞానం అభివృద్ధి చెందుతున్నకొద్దీ విద్యార్థులు తమ ముందు తరాల వారికంటె ఎంతో మెరుగయిన పరిస్థితిలో విజ్ఞాన సముపార్జన ప్రారంభించడానికి అవకాశాలున్నాయి. ఇటువంటి విద్యార్థులకు కావలసిన విజ్ఞానాన్ని అందించగల ఉపాధ్యాయులే ఈ నాటి విద్యావ్యవస్థలో వుండడానికి అర్హులు. మిగతావారికి స్థానం లేదు. జాగ్రత్తగా పరిశీలించి చూస్తే ఇటువంటి మంచి అధ్యాపకులు లోపించిన చోటల్లా విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం ఏర్పడుతున్నది.

అధ్యాపకులలో, ముఖ్యంగా కాలేజీలు, యూనివర్సిటీలలో పనిచేసే వారిలో వారికున్న నైపుణ్యాలను సద్వినియోగపరచి, విద్యార్థులకు ఉపయోగపడేరీతిగా తమను తాము తీర్చిదిద్దుకోవాలన్న మార్పు రావడం ఎంతయినా అవసరం. వారి అవసరాలను కప్పిపుచ్చుకోడానికి విద్యార్థుల తప్పులు మీద చేతులు వేసుకు తిడుగుతూ, చదవకపోవడం మొదలైన కారణాలు చూపుతూ, వారి ఇష్టాను సారం నడుస్తూ కాలం గడుపుతున్న వారికి విద్యా సంస్థలలో స్థానం లేకుండా పోతే రోజు వస్తేనేతప్ప మన విద్యా రంగం బాగుపడదు ఈ సమస్య ఇలా వున్నంత కాలం ప్రభుత్వానికి, ప్రజలకు కూడా అధ్యాపకుల మీద ఎంత మాత్రం సానుభూతి వుండదు అందుకే వీరికి జీతాలు యు. జి. సి. ప్రతిపాదించిన రీతిగా ఇవ్వడానికి ప్రభుత్వానికి అంతటి విముఖత

శ్రీ అండాల్లి నీత్యనారాయణ

ఉపాధ్యాయుల స్థాయి ఈనాడు ఎంతగానో దిగజారిందన్నవిషయం అందరూ చూస్తున్నదే. ఈ విషయాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం తమను తామే మభ్యపెట్టుకోవడమన్న మాట ఉదాహరణకు ఒక విద్యార్థి తనకు పాఠం చెప్పి అధ్యాపకుని గురించి అన్నమాటలు ఈ పరిస్థితిని కొట్టవచ్చినట్టు చెబుతున్నాయి. "అందరికీ అన్ని విషయాలు తెలియాలని అనము. కాని మాకే తప్పులని తెలిసే విషయాలు చెప్పే మా లెక్చరర్లని ఏమనాలి?" అన్నాడు చదువుపుచిన విద్యార్థుల ఒక విద్యార్థి. దీన్ని గురించి వ్యాఖ్యానించడం అనవసరం.

ఈ మధ్య ఉస్మానియా యూనివర్సిటీ 50 సంవత్సరాల పైబడి ఆ వృత్తిలో వుండడానికి అనర్హులనుకున్నవారు చాలా మంది అధ్యాపకులను తొలగించింది. ఇంకా కొందరు దీని తొలగించడానికి ఆలోచనలు జరుగుతున్నాయనికూడా వింటున్నాము. అనర్హులైన వారిని తీసివేయడానికి అంతకాలం పట్టాలా? ఈలోగా అతడు ఎందరి భవిష్యత్తు నాశనం చేసివుంటాడో ఊహిస్తే భయమ్తో. సర్వీసుతో నిమిత్తంలేకుండా, అర్హతానర్హతలు నిర్ణయించి అనర్హులైనవారిని ఎంత తొందరగా వదిలివేస్తే అంత మంచిది.

ప్రమాణం అధ్యాపకుడంటే సమాజంలో వున్న అభిప్రాయం మారి, అతనికి పూర్వపు గౌరవ స్థానం రావాలంటే అధ్యాపకులలోనే చాలా మార్పు రావలసివుంది. జీతాల విషయం, సర్వీసు నిబంధనల విషయం మొదలైన వాటిని గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న అధ్యాపకుల సంఘాలు వాటిలోనూ ఈ విషయం గురించి కూడా తీవ్రంగా ఆలోచించడం చాలా మంచిది.

మనవిద్యారంగం

తేలిక పరతులపై ముడి పెట్రోల్ సరఫరా కాకు

కొన్ని దేశాల సమ్మతి: లోకసభలో శ్రీ మాలవీయ వివరణ

న్యూఢిల్లీ జనవరి 20— పెట్రోల్ తక్కువ తీసే కొన్ని మిత్రదేశాలనుంచి మరి ఎరితులపై ముడి పెట్రోల్‌ను భారత ప్రభుత్వం సంపాదించగలిగిందని పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు లోకసభలో చెప్పారు.

సంప్రతింపుల ద్వారా సులభ షరతులతో ముడి పెట్రోల్ దిగుమతిచేసుకొనడానికి ప్రభుత్వం అయా దేశాల కృషి చేస్తున్నదని కొన్నిసందర్భాలలో విజయం సాధిస్తున్నాము, మరికొన్ని సందర్భాలలో విఫలమౌతున్నామని తెలియజేశారు

ఇండియాకు తక్కువ రేట్లకు ముడి పెట్రోలు సరఫరా చేయడానికి అవకాశం వున్నప్పుడు పెట్రోల్ ఉత్పత్తిదారులు అలాగే అందజేస్తున్నారని. అలా చేయలేనప్పుడు నిర్మొహమాటంగా ఆ విషయాన్ని చెబుతున్నారని అయన వివరించారు

పెట్రోల్ అన్వేషణకు పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థలో ఇప్పటివరకు ఇండియా ఎట్టి ఒప్పందం కుదుర్చుకొనలేదని శ్రీ నరసింహారెడ్డి ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు

అయితే ఇరాన్ ఇరాక్ తీర ప్రాంతాలలో భారత పెట్రోల్ సహకారసంస్థ పనిచేస్తున్నదని శ్రీ మాలవీయ చెప్పారు.

"రైల్వేల సరకు రవాణాలో తగ్గుదల లేదు"

కొన్ని సర్వేసులలో మాంద్యం వలన తగ్గినా రైల్వేల ద్వారా సరకు రవాణా తగ్గినట్టు వచ్చిన వార్తలు ఓజంకాదని రైల్వే శాఖ స్టేట్ మంత్రి మహమ్మద్ షాఫీ ఖురేషీ నేడు లోకసభలో చెప్పారు

1975 డిసెంబర్‌లో 170 లక్షల టన్నుల సరుకు రైల్వేలద్వారా రవాణా జరిగిందని. ఇది ఒక రికార్డుఅని అయన అన్నారు.

రైల్వేలకు లాభం వస్తున్నదీ, నష్టం వస్తున్నదీ చెప్పడానికి అయన నిరాకరించారు

ఈ ఏడాది సవరించిన అంచనాలకు, వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాలకు తుది రూపమిచ్చామని. రైల్వే బడ్జెట్ ప్రతిపాదించినప్పుడు ఈ వివరాలు వెల్లడి కావలసి శ్రీ ఖురేషీ పేర్కొన్నారు

విమాన సర్వీసులు

గుజరాత్‌లోని కెషోట్‌కు వచ్చే వేసవి నుంచి విమాన సర్వీసు తిరిగి ప్రారంభం కాగలదని టూరిజం, విమానయాన శాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు రాజ్యసభలో చెప్పారు.

పిల్లాకు విమానసర్వీసు ఏర్పాటుచేయడానికి సంబంధించిన అంశం గురించి ఎదురైనప్రశ్నకు సమాధానం ఇస్తున్నప్పుడు మరొక ప్రశ్నకు అయన ఇదులు చెప్పారు

అన్ని రాష్ట్ర రాజధానులతో విమాన సర్వీసులను నెలకొల్పుకోవడం అభివృద్ధియైనప్పటికీ ఆర్థిక లౌకిక కారణాల దృష్ట్యా అది సాధ్యపడదని శ్రీ రాజబహదూర్ తెలియజేశారు

పశ్చిమ యూరప్‌లో సోషలిస్టు పార్టీల పైఖరి

కోపెన్‌హాగన్ జనవరి 20— పశ్చిమ యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు కుదుర్చుకొనవలసి ప్రసక్తిలేదని సోషలిస్టు పార్టీల నాయకులు స్థూలంగా అంగీకారానికి వచ్చారు

ప్రాంతీయ అభివృద్ధికి "లీడ్" బ్యాంకుల కృషి

కేంద్ర మంత్రి శ్రీ ముఖర్జీ అసంతృప్తి

న్యూఢిల్లీ జనవరి 20— దేశంలో వివిధ ప్రాంతాల అభివృద్ధిలో లీడ్ బ్యాంకుల కృషి అంతంత మాత్రమే కలదని బ్యాంకింగ్, రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ నేడు రాజ్యసభలో చెప్పారు.

పిల్లాకు విమానసర్వీసు ఏర్పాటుచేయడానికి గల వివిధ అంశాల గురించి ఎదురైనప్రశ్నకు సమాధానం ఇస్తున్నప్పుడు మరొక ప్రశ్నకు అయన ఇదులు చెప్పారు

పెట్రో ప్రశ్నలకు, అసమంజస వ్యత్యాసాలు సంబంధించి సమాధానమిస్తూ జిల్లాలలో కొత్త శాఖలను ఏర్పాటు చేసే విషయంలో ఎదురైన అంతా అడ్డంకులు తొలగిపోతున్నాయని, జిల్లాలలో లీడ్ బ్యాంకులు పెట్రో శాఖలను తెరవడాయని అయన చెప్పారు. అంటే, అన్నిజిల్లాలలోను లీడ్ బ్యాంకులు తమ శాఖలను ఏర్పాటు చేయలేదని శ్రీ ప్రణాబ్ ముఖర్జీ పేర్కొన్నారు.

లీడ్ బ్యాంకుల ఎంపిక ప్రధానలక్ష్యం ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం. అన్ని జిల్లాలలోను బ్యాంకుల శాఖలను ఏర్పాటు చేయడమేనని అయన వివరించారు.

97 లీడ్ జిల్లాలలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా 747 శాఖలను, ఎసోసియేటెడ్ బ్యాంక్ 39 జిల్లాలలో 235 శాఖలను తెరచిందని అయన వెల్లడించారు

ప్రాంతం లేదా జిల్లాస్థాయి అభివృద్ధి రంగంలో కేవలం బ్యాంకులు మాత్రమే సంస్థలుకావని. ఇతర ఆర్థిక సహాయ సంస్థలుకూడా కలవని అయన అన్నారు బ్యాంకులు కేవలం ప్రాయోజకర్‌గా వ్యవహరిస్తున్నాయని మిగిలిన సంస్థలు మొత్తం కార్యక్రమం నడుస్తాయనికి, సహకారానికి కృషిచేస్తాయని శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

నష్టకూడు, సదుద్దేశం రైతులకు ఋణసౌకర్యాలు వారికి ఋణాలు మంజూరు చేసే విషయంలో వివిధ ప్రాంతాలనుంచి ఫిర్యాదులు అందుతున్నవని శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

ఎక్కువ ప్రాంతం సంప్రతింపుల సంఘం నిర్ణయం మేరకు రిజర్వుబ్యాంకు గుజరాత్, మహారాష్ట్రలలో లీడ్ బ్యాంకు పథకాన్ని పరీక్షించడానికి రెండు అధ్యయన బృందాలను నియమించిందని అయన వెల్లడించారు.

లీడ్ బ్యాంకులకు అనుబంధంగా కమిటీలు కలవని. ఆ కమిటీలలో జిల్లా ఉద్యోగులు సభ్యులని. వాటిలో అనేకం కాదులు ఎవరూ సభ్యులు కాదని ఎలాంటి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు

తమిళనాడు పాత కాంగ్రెస్ విలీనీకరణ వర్గ పై వ్యతిరేకుల దౌర్జన్యాలు

తిరుచిరాపల్లి, జనవరి 20— తమిళనాడు సంస్థా కాంగ్రెస్ కమిటీలోని రెండు కాంగ్రెస్‌ల విలీనీకరణ వ్యతిరేక వర్గం వారు విలీనీకరణ అనుకూలురైన దౌర్జన్య దర్యాప్తులు పాల్పడుతున్నట్టు తరోపేనూ కమ్యూనిస్టు పార్టీ తమిళనాడు యూనిట్ కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. కళ్యాణ సుందరం ప్రధాని శ్రీమతి గాంధీకి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ ఓంమెహతాకు టెలిగ్రామ్‌లు పంపారు.

శ్రీ కళ్యాణ సుందరం ప్రధానికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి పంపిన టెలిగ్రామ్‌లలో తమిళనాడు పాత కాంగ్రెసులోని పార్టీ విలీనీకరణ అనుకూలురపై ప్రతికూలురు జరుపుతున్న దౌర్జన్యాలు గురించి సాకల్యంగా వివరించారు.

చిత్రసీమ

భూదానానికు రూపకల్పన

"రా[illegible] అందంగా రూపకల్పన చేయగల [illegible] రాజబాబు

[illegible] మరిచి రోజున పద్దాడు' చిత్రం కె. వి. రెడ్డి దర్శకత్వం [illegible] 'మనవి సోదాడు' అన్నాడు [illegible] హాస్య నటుడు రాజబాబు [illegible] కలిసి [illegible]

గత సంవత్సరం రాజబాబు [illegible] వారే యమునా తీరే" శతదినోత్సవం జరుపుకున్న సంగతి పాఠకులకు విదితమే! మరిచి రోజున పద్దాడు' చిత్రం మార్చిలో హైదరాబాద్‌లో నిర్మాణం ప్రారంభం కానున్నది. దాదా అండ్ దాదా రికార్డింగ్ పేరిట నిర్మించబడే ఈ చిత్రంలో కొత్త పాత వారలు మెరికలలాగా వుంటుంది రాజబాబు కథ. డి.వి. సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం తమిడిపాటి మాటలు, మధుసూదన్ ఛాయాగ్రహణం. ఆత్మ ఎడిటింగ్. వెంకన్నబాబు నిర్మాణ నిర్వహణ నిర్వహిస్తున్న ఈ చిత్రానికి శ్రీమతి లక్ష్మీఅమ్మలు నిర్మాత. అంతేకాక ఎమ్మెల్ తమిళ సంగీత దర్శకుడు జంట కంపోజర్— జోడీ ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పేరుపొందు కలిగించే సంగీతంతో పరిచయం కాబోతున్నారు.

"ఈ చిత్ర నిర్మాణం పూర్తికాగానే ఇంకా నేను వ్రాసిన 'సంపద్దలిలక్ష్మి-ప్రేమ్మా', "బహుగానం", "సంతం పెళ్ళి బొమ్మలు" కథలను చలనచిత్రాలుగా రూపొందించాలని నా ఆశయం" అన్నారు రాజబాబు

'మనవి రోజున పద్దాడు' చిత్రం అన్నపూర్ణ పిక్చర్స్ ద్వారా పంపిణీ అవుతుంది.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

కొత్తఇంగ్లీషు పుస్తకం

సోషలిజంకోసం నెహ్రూ జరిపిన పోరాటం

1935 లో శ్రీ కృష్ణమేనన్ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతనుంచి ప్రచురిస్తే ఒక ముఖ్యాంశం వుంది.

"[illegible] త్వరలో వెలువడాలని నా అభిప్రాయం. భారత దేశానికి సంబంధించి ముఖ్యాంశం వుంది. అయితే ప్రాధాన్యం తగ్గిపోతుంది."

నెహ్రూ ఆత్మకథ అత్యంత ప్రముఖమైన ఆత్మకథలలో ఒకటి. ప్రపంచ సాహిత్యంలో దానికి ఒక స్థానం వుంది. అందువల్ల, అది ఎప్పుడూ కొందరికు చిట్టిన పుస్తకం కాదాడు అయితే. ఆ గ్రంథ ప్రచురణకు ఆలస్యమైతే నెహ్రూ మనస్సులో వున్న "ఆ రాజకీయ ప్రాధాన్యం" అప్రధానమైపోయి వుండేది.

ఆ "రాజకీయ ప్రాధాన్య" మేమిటి? కాంగ్రెసును, దానితోపాటు దేశాన్ని సోషలిజం వైపు పురోగమింపజేయాలని నెహ్రూ ఉద్దేశం. గాంధీజీలోని కొన్ని అంశాలతో తాను ఏకీభవించలేకపోవడమే అయినప్పటికీ అయిన తెలుపుతున్నాడు. గాంధీలో ఏ విషయంలో, ఎంతవరకు, ఎందుకు తాను విభేదిస్తున్నదీ అయిన అప్పటికే బాహాటంగా చెప్పదలచుకున్నాడు. అందుకు ఆ తరువాత జరుగనున్న లక్నో కాంగ్రెసులో తాను చేయవలసిన అధ్యక్షోపన్యాసమే తగిన అవకాశమని అయిన భావించాడు.

అందువల్లనే, తన ఆత్మకథను వీలైనంతత్వరలో ప్రచురించాలని నెహ్రూ అదుర్దాపడినట్టు స్పష్టమౌతున్నది. అయితే, అది 1936 ఏప్రిల్‌లోనే వెలువడింది. లక్నో కాంగ్రెసు మహాసభ జరిగింది కూడా ఆ నెలలోనే. అయినా, అప్పటిలో అయిన ఆత్మకథ ప్రచురణకు అయిన ఉద్దేశించిన ప్రయోజనం చేకూరింది. ఆగ్రంథం ప్రచురింపబడిన వెంటనే ఇండియాలో కాని, విదేశాలలోకాని ఎక్కడచూసినా ఒక విషయం దర్శింపబడింది— అది గాంధీ, నెహ్రూల మధ్య గల విభేదాలు వీరిద్దరి మధ్య గల విభేదాల అభిప్రాయాన్ని పూరించడం ఎన్ని చేసి సాధ్యంకా దనేటంతవరకు కొందరు వెళ్ళారు. అయితే, ఈ విభేదాలు కేవలం దాహ్యమైనవని కొందరు వాదించారు అల్పంగా భారతీయ సమస్యల పరిష్కారాన్ని సోషలిజ్ద్వారా తింతో సాధించవచ్చునా? అన్న విషయమై దేశంలో చర్చోపచర్చలు జరిగాయి.

ఇందువల్లనే, "నెహ్రూకు వచ్చిన ఆనందహర్షాలు నెహ్రూ అన్న గ్రంథాలలోని ఏడవ వ పుటకి పిలువ హెచ్చింది. (ఓరియంట్ లాంగ్మన్ 3-5 820, హైదరీగూడా హైదరాబాద్-1 వెల 70 రూపాయలు.) దీనిలో 1935 సెప్టెంబరు, 1936 డిసెంబరు మధ్య కాలంలో జరిగిన విషయం ప్రస్తావనవుంది.

అల్మోరా జైలునుంచి ఆకస్మికంగా నెహ్రూ విడుదల. జబ్బులోవున్న తన భార్యను చూడ్డానికి వెంటనే అయిన అల్మోరా ప్రయాణం. మిత్రులను కలుసుకొనడానికి అయిన లఖ్నవ్ ప్రయాణం. స్వీట్జర్లాండులోని ఒక సర్వింగ్‌హోంలో శ్రీమతి కమలానెహ్రూను మార్చడం. అక్కడ అయిన మృతి. ఇండియాకు నెహ్రూ రాక. అయిన అత్మకథ ప్రచురణ. దాని ప్రభావం. లక్నో కాంగ్రెసు. సమ్మిళిత ప్రదానాలైన ఉద్యమన— ఈ కాలంలో నెహ్రూ జీవితంలోని ముఖ్య సంఘటనలో ఇవి కొన్ని మాత్రమే అయితే. ఇండియాలు, కాంగ్రెసులు అక్కడ సోషలిజం కాలాన్నన్నదే ఈ కాలంలో అయిన ప్రధానమైన ఆలోచన.

చివరికి— ఈ అన్ని సాధనలో అయిన విజయం సాధించాడా. ఇందుకోసం అయిన పోరాడం జరపవలసి వచ్చింది. ఆ పోరాటం ఎంత జటిలమైనదో ఈ సంపుటాన్నంతటి ప్రచురించిన డిస్ట్రిక్ట్ డాక్టర్ ఎస్. గోపాల్ అద్భుతమైన ఎడిట్ చేశారు.

జనవాక్యం

బంజరు భూములకు శాశ్వత పట్టాలు

కడపటి సవరణలలో పన రాష్ట్రంలో సంపాదుతీరాడ్ రజతోత్సవాలను జరిపే ఉపయు ప్రతి జిల్లాలో ఐదు భూములకు తాత్కాలిక పట్టాలను మంజూరుచేసి మంత్రులు హరిజన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులు, రహదారులు-భవనములశాఖ
ఆధ్వర్యములో బి. ఎస్. ఎస్. రాము,
నల్గొండ.

సవరణ

తి. 10-1-1976న రోజున "ఆంధ్రజ్యోతి" మూడవ పేజీలో క్రమ సంఖ్య: (-) లో ధరావతుసొమ్ము రు. 900/-కు బదులుగా రు. 1,000/- లు గాను, (4) లో "ఇట్టి పాటలకు" బదులుగా "ఇట్టి పాటదారులకు"గాను, (5) లో "పత్రము ప్రాయుంటి"కు బదులుగా "పత్రము ప్రాయుంటి"గాను, విపరమైన పట్టికలో 1. మోటారు సైకిళ్ళు మరియు స్కూటర్లు రేటు ఒకటికి రు.9.50 పైసలకు బదులుగా 0.50 పైసలు గాను చదువు కొనవలసింది.

(సం) మహమ్మద్ కరీముల్లాఖాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదారులు-భవనముల శాఖ
నల్లగొండ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ, నెల్లూరు సౌత్ డివిజన్

వంట చెరకు కూపుల విక్రయము

నెల్లూరు సౌత్ డివిజనులోని రాపూరు, వెంకటగిరి, సత్యవేడు రేంజిలలోని వంట చెరకు కూపుల విక్రయము నెల్లూరు సౌత్ జిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణములో తే 9-2-76 వ ఉ॥ గం 11.00 ల నుండి వెల్లూరు సౌత్ జిల్లా ఫారెస్టు ఆఫీసరుచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారుచే గాని జరుపబడును. యూనిట్ల వివరములు పరియు వేలము నిబంధనలు నెల్లూరులోని నెల్లూరు జిల్లా సౌత్ ఫారెస్టు కార్యాలయమునందుగాని పొందవచ్చును.

(సం) సి. వేణుగోపాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
నెల్లూరు సౌత్.

87/Advt/76/10-1-76 నెల్లూరు.

వర్గీకృత ప్రకటన

టెక్నికల్ ఎడ్యుకేషనల్

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే జరుపబడు అగ్రికల్చరల్ అండ్ డ్రాయింగు లోయరు. హయ్యరు పరీక్షలకు [illegible] తక్కువ ఎస్.ఎస్.సి. ఇంటరు ప్యాసు చేసి పెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పోస్టులు వసతిగలవు. ఉద్యోగం గ్యారంటీగా పొందగలరు. ఈ కోర్సులో ప్యాసు అయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూళ్ళలోనుండు ఎంటరుయతీ సమితులలో టీచర్లుగాను, వీరు మెన్స్‌గాను మరియు డ్రాయింగు మాస్టార్లుగాను పనిచేసి నెలకు రు 310 నుండి 540 వరకు జీతం పొందవచ్చును. పోస్టల్ ట్యూషను కూడకలదు. ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య ప్రాంతాలలోను పరీక్ష సెంటర్స్ కలవు. పూర్తి వివరములు అప్లికేషన్స్ కావలసిన వారు రు. 2.00లు ఎం.ఓ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్. (పోస్ట్: 4003)
S.S.V.T Institute (Regd)
Vidhurnagar

"మరొక ఏడాదికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతవుండదు"

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, జనవరి 20— వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పూర్తిగా లభ్యమౌతుంది. విద్యుచ్ఛక్తి కొరతను పూర్తిగా ఎదుర్కొనగలమని ఆశిస్తున్నారు.

నేటి ఉదయం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ దిగువన నీలేరువద్ద 100 మెగావాట్ల యూనిట్ వచ్చే నెలాఖరున తప్పనిసరిగా ఉత్పత్తిప్రారంభిస్తుందని చెప్పారు. శ్రీశైలంవద్ద ఒక యూనిట్ 1977 సంవత్సరం ప్రారంభంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆయన తెలియజేశారు.

నాగార్జున సాగర్ జల విద్యుత్ ప్రాజెక్టు రాక, కొత్తగూడెంవద్ద మరొక యూనిట్ కూడా ఉత్పత్తి ప్రారంభిస్తుందని శ్రీ వెంగళరావు తెలియజేశారు.

'దేశపటిష్ఠతకు త్యాగం': శ్రీ సంజయ్‌గాంధీ విజ్ఞప్తి

మాండ్య, జనవరి20 — పటిష్టమైన దేశంగా నిర్మించడానికి కనీసం కొద్దిపాటి త్యాగమైనా చేయాలని యూత్ కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజయ్‌గాంధీ నిన్నవ్యవసాయ దారులకు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ పెద్ద సభలో ప్రసంగిస్తూ, కామ్ ఉత్పత్తి చేసిన పదునుల ధరలు తగ్గడంగురించి వ్యవసాయదారులు అందోళన చెందుతుండవచ్చు. కాని, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగితే, ఇతర వస్తువులన్నింటి ధరలు కూడా పెరుగుతాయని అయన అన్నారు. వ్యవసాయ దారుల ప్రయోజనాల రక్షణకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం కనీస ధరలను ప్రకటించిందని ఆయన తెలియజేశారు.

ఎక్కువ వేతనాలు కావాలని పారిశ్రామికులు కోరుతున్న కోర్కెల విషయం ప్రస్తావించి, ఇందువల్ల వారి పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని శ్రీ సంజయ్ గాంధి చెప్పారు సమాజంలోని అన్ని తరగతుల వారికి కొద్దిదాకా నికి ధరల స్థాయి నిలబెట్టడానికి తమ కోర్కెలను త్యాగం చేయాలని ఆయన కార్మికులను కోరారు.

ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెసు పార్టీ ఎల్లప్పుడూ నిలబడిందని శ్రీ సంజయ్ అన్నారు.

పేదరికాన్ని ప్రభుత్వం మాత్రమే తొలగించలేదని, అందరూ కలసి పనిచేయాలని ఆయన అన్నారు.

కర్ణాటక పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణన్ కూడా సభలో ప్రసంగించారు.

తొలుత శ్రీ సంజయ్ గాంధిని పట్టణంలోని ముఖ్య వీధులలో ఊరేగించారు.

పంచాయతీలచే 24 న ఉత్సవాలు

హైదరాబాద్, జనవరి 20— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పదేళ్ళ పాలన పూర్తి అయిన సందర్భంగా ఈనెల 24 వ తేదీన పంచాయతీరాజ్ సంస్థలన్ని ఉత్సవాలు జరపాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ జకలావు లక్ష్మణదాస్ ప్రకటించారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాముఖ్యాన్ని ప్రజలకు వివరించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని జిల్లా పరిషత్తులు పంచాయతీలు ఉత్సవాలు ఆదర్శవంతంగా జరపాలని పత్రికా ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.

కడప జిల్లా గ్రామంలో తుపాకి కాల్పులలో ఆరుగురికి గాయాలు

హైదరాబాద్, జనవరి 20— కడప జిల్లాలోని కనమలం అనే గ్రామంలో గత గురువారంనాడు రెండువర్గాల మధ్య జరిగిన తుపాకీ కాల్పులలో ఆరుగురు గాయపడినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి నిన్న అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. ఆ గ్రామంలోని ఒక వర్గానికి చెందిన ఒక వ్యక్తి వర్గానికి చెందిన ఒక తుపాకిని బలవంతంగా రెండవ వర్గం వాడు తీసుకున్నారనే నెపాన ఈ కాల్పులు జరిగాయట.

ఇండియా మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. వి. గజేంద్రగడ్కర్ రాష్ట్రాన్ని ప్రజలను కర్తవ్య పరాయణులను చేయడంలో విఫలమైందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు పూనా వార్త.

చస్నాలా గనివద్ద హృదయ విదారకమైన దృశ్యాలు

ధన్బాద్, జనవరి 20—24 రోజులుగా ఆందోళనతో ఎదురుచూస్తున్న లోగ్గు గనిలో చిక్కుకుపోయిన 375 మంది కార్మికుల కుటుంబాల ఆశలు నిన్న మధ్యాహ్నంతో భగ్నమయ్యాయి.

గనినుంచి మొదటి మృతదేహాన్ని బయటకు తీసుకురాగానే అక్కడికి చేరిన శ్రీ. పుదపుడు, పిల్లలు హాహాకారాలు ఎలవడం ప్రారంభించారు.

నీటి ముంపుకు గురైన గనినుంచి నీటిని తోడివేయడానికి 24 రోజులపాటు రేయింబవళ్లు కృషిచేసిన తదుపరి నిన్న బయటకు తీసుకొచ్చిన మృతదేహం కేవలం అస్థిపంజరంగా మిగిలివుంది. క్యాప్‌ల్యాంప్ బెల్టు సెంటిమెంటు బట్టి ఆ మృతదేహం కాలిబొటిదిగా గుర్తించారు.

ఆ కళేబరాన్ని చూడగానే ఆయన భార్య, అత్తి మూర్ఛపోయారు. వెంటనే ఆ ఇద్దరికి జీపులో వారి ఇంటికి పంపించారు.

బీహార్ కార్మిక మంత్రిచే పుష్పమాల సమర్పణ

బీహార్ రాష్ట్ర కార్మిక మంత్రి రాదు దులారి సింగ్ స్టీల్ అథారిటి, కేంద్ర ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్‌లు తదుపరి ఆ భౌతికకాయానికి పుష్పమాలలను సమర్పించారు.

ఈ విషాద సంఘటన జరిగిన 24 రోజుల తదుపరి మొదటి పరిశీలక బృందం గనిలోకి వెళ్ళినప్పుడు గనిలో చిక్కుకున్న కార్మికుల బంధువులు వందలాది మంది గనివద్దకు చేరారు. తమ ప్రేమపాత్రులు ఏదో అద్భుతంవల్ల బ్రతికి బయటపడతారన్న ఆశాభావంతో వారిలో కొందరున్నారు.

గనిలో చిక్కుకున్నవారు పశేవులుగా పున్న చిన్నోలు కనిపించకపోవడం గనిలోకి వెళ్ళిన బృందం బయటికి రాగానే చెప్పినప్పుడు కొంతమంది ఏడ్వడం ప్రారంభించారు. మరికొంతమంది నిశ్చేష్టులై చూస్తూ వుండిపోయారు.

ఆ బంధువులను ఓదార్చడానికి మహిళా సమితికి చెందిన పెద్దమంది వలంటీర్లు ఎంతో ప్రయత్నించారు.

రెండవ సంఘటన గని గొయ్యిదుట్టు అంటువ్యాధులు సోకకుండా చర్యలు తీసుకున్నారు భారతి కాయాలను గుర్తించడానికి శవ పరీక్ష జరపడానికి కాంహౌండిడు, డాక్టర్లు, స్త్రీ వర్గ బృందాలను సమీకరించారు.

రెండవ గని గొయ్యికి దక్షిణపు వైపున కొయ్య వేదికలను ఏర్పాటు చేశారు. చనిపోయినవారిని బంధువులు అంతిమ దర్శనం చేసుకోడానికి వీలుగా ఈ వేదికలు నిర్మించారు.

చెడిపోయిన మృతదేహాలనుంచి వెలువడే చెడువాసనను తగ్గించడానికి గంధపు చెక్కలను, అగరవత్తులను వెలిగిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సొంత ఇళ్ళ పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆర్థిక శాఖ మంత్రి వెల్లడి

హైదరాబాద్, జనవరి 20— ప్రభుత్వ ఉద్యోగులలో ప్రతి ఒక్కరికి, జిల్లా పరిషత్తులలో పనిచేస్తున్న ఉద్యోగులలో ప్రతి ఒక్కరికి రాష్ట్ర గృహ శాఖ ద్వారా ఒక సొంత ఇల్లు లభించే పథకాన్ని ప్రారంభించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పి.వి.కె. రంగారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర గృహ శాఖ అధికారులు నాలుగవ పంచవర్షప్రణాళికలో ప్రారంభిస్తూ ఆయన ఈ సంగతి వెల్లడించారు.

భారత జీవిత బీమా సంస్థ ప్రారంభించిన పథకం పద్ధతులలో ఉద్యోగులు సొంతఇళ్ళు సంతరించుకొనడానికి వీలయే విధంగా నిర్మాణాత్మక ప్రాజెక్టులను రాష్ట్ర గృహశాఖలు చేపట్టాలని శ్రీ రంగారెడ్డి ఉద్బోధించారు.

ఈ పథకానికి నాలుగు ఒక కోటి రూపాయలు అప్పుగా ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గృహ శాఖ సిద్ధంగా వున్నదని ఆయన చెప్పారు.

అల్జీరియాపై మొరాకో మంత్రి ఆరోపణ

కయిరో, జనవరి 20— తమ దేశపు సరిహద్దులో అల్జీరియా పెద్దఎత్తున ఆయుధాలను సమీకరిస్తున్నదని మొరాకన్ విదేశాంగ మంత్రి అహ్మద్ లరాకీ ఆరోపించినట్టు నే డిక్కడ తెలియవచ్చింది.

ఆహ్వానము

ది. 21-1-76 బుధవారం ఉదయం 10-00 గంటలకు
మంగళగిరి మెయిన్ బజారులో

ది గుంటూరు డిస్ట్రిక్టు హ్యాండులూమ్ క్లాత్ ప్రొడ్యూసర్సు కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్ (Regd No.G R (W)12) వారి విక్రయ కేంద్రమునకు
ఆంధ్రప్రదేశ్ చేనేత మరియు జవుళి శాఖామాత్యులు
గౌ॥ శ్రీ కె. వి. కేశవులుగారు ప్రారంభోత్సవము జరిపెదరు.
ఆం.ప్ర. హ్యాండెక్స్ అధ్యక్షులు డిస్ట్రిక్టు హ్యాండులూమ్ క్లాత్ ప్రొడ్యూసర్సు మార్కెటింగ్ సొసైటీ చైర్మన్
శ్రీ గోలి గోపాలరావుగారు అధ్యక్షత వహించెదరు.
గనుక ప్రజలు వేలాదిగా పై కార్యక్రమములో పాల్గొని పథకము జయప్రదం మొనర్చ గోడుచున్నాము
మాదర్శ గుంటూరు జిల్లాలో తయారు కాబడిన అన్ని రకముల చేనేత చీరలు చీరతులు, లుంగీలు, పర్దింగ్ మొదలైన వస్త్రములు సరసమైన ధరలకు దొరుకును.
వాడకందారులకు 31-1 76 వరకు రూపాయికి 20 పైసలు చొప్పున రిబేటు ఇవ్వబడును
ఇట్లు,
మంగళగిరి, 15-1-76
మునగాల మంగయ్య (చైర్మన్)
సర్వీస్-ఇన్-చార్జి-కమిటీ

నిర్యాణము

జననము: 20-10-1954
నిర్యాణము: 17-1-1976

మా ఏకైక పుత్రిక మా భాగ్యలక్ష్మి శ్రీ సాదినేని సత్యనారాయణ గారి భార్య యునగు సాదినేని ఉమాదేవి 17-1-76 తేదీన దుర్మరణ చెంది, తన ఇరువురు పిల్లలు చిన్నారి కుమార్తె (7), కుమారుడు (5). బావలు, తోడికోడండ్రను, బంధు మిత్రులను, ఎన్నడునూటికి అరని కన్నీటి కడలిలో ముంచి, కొలదిపాటి అస్వస్థతతో స్వర్గస్థురాలైనది.

ది. 31-1-76 తేదీన వింజనంపాడు అగ్రహారం తాలూకా, ప్రకాశం జిల్లా) లో మా స్వగృహమందు పెద్ద కర్మ జరుగును

భర్త: సాదినేని సత్యనారాయణ, నీకన్యవిద్యలు: అనూరాధ, ఆదిబాబు, బిడ్డ అన్నలు: సాదినేని వెంకటేశ్వర్లు శివశంకరరావు, తండ్రి: అంచా రామయ్య చౌదరి తల్లి: అంచా దశాలమ్మ, మనమరాలు: అడ్డగుడ అంజయ్య మేనత్త: పలకలక్ష్మి

డి.ఎం.కె. ప్రభుత్వం భవిష్యత్తుపై నిర్ణయం చేయలేదు

మద్రాసులో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

మద్రాసు, జనవరి20- వచ్చే మార్చిలో పదవీకాలం పూర్తిఅయ్యే తమిళనాడు ప్రభుత్వపు కాలపరిమితిని పొడిగించే విషయమై కేంద్రం యింతవరకు ఒక నిర్ణయం చేయలేదని కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు. పరిచిన సమయంలో ఒక నిర్ణయం చేస్తుందని ఆయన అన్నారు.

రాజకీయవర్గాలలో విలేకరులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. శాసన సభ ప్రభుత్వపు కాలపరిమితి పొడిగించిన విషయం ఒక పరిశీలన శ్రీరెడ్డి దృష్టికి తీసుకురాగా ఆ ప్రశ్నపైన కోరికి తీసుకరావడం సరియైనది కాదని, ఈ విషయంలో ఒకే ఎత్తిలాంటూ వుండిదన్నారు. కాలపరిమితి పొడిగింపు ఒక ప్రత్యేక రాష్ట్రంలో పరిస్థితి, సమయాలపై ఆధారపడివుంటుందని, ప్రభుత్వ కాలపరిమితిని పొడిగించమని కోరుతూ, అందుకు వ్యతిరేకంగాను కేంద్రానికి టెలిగ్రాములు అందాయని శ్రీ రెడ్డి చెప్పారు.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మరొక రాష్ట్ర ముఖ్యమంత్రిని సమర్థించడంపై అభిప్రాయం అడుగగా సాధారణంగా ఒక ముఖ్యమంత్రి మరొక రాష్ట్ర ముఖ్యమంత్రిని సమర్థించరని, ఒక ప్రజా సమస్య సంబంధించి ఇద్దరు ముఖ్యమంత్రులకు భిన్నాభిప్రాయాలు అందులో రెండు పార్టీలకు చెందినవారైనప్పుడు వుంటాయని శ్రీ రెడ్డి చెప్పారు. సంకుచిత లక్ష్యాన్ని పోత్సహించకూడదని శ్రీనిద్దార్థ శంకర్ రే చెప్పడం పరిచైనదేనని కేంద్ర హోం మంత్రి అన్నారు.

విలీనవాదులపై దౌర్జన్యం

తమిళనాడులో కాంగ్రెసులో విలీనం కావాలన్నవారిని దారిలోకి కొనవాగుతున్నట్టు కేంద్రానికి విన్నపాలు అందుతున్నాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

తమిళనాడులోని శాంతి భద్రతల పరిస్థితిపై తన అభిప్రాయం చెప్పడానికి శ్రీ రెడ్డి నిరాకరించారు. తన మన్న అభిప్రాయాలను తనవరకే అట్టిపెట్టుకుంటానన్నారు.

ప్రసంగం ముఖ్యమంత్రిని కాని, ఇతర డి.ఎం.కె. మంత్రులను కాని కదుపుదునే ఆలోచన లేదని ఆయన అన్నారు

తమిళనాడు రాష్ట్ర గవర్నరు పదవి

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా పదవీకాలం వచ్చే మే నెలలో పూర్తిఅవుతుంది. తదుపరి ఎవరిని నియమించాలన్న దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరల తగ్గుదల

—కేంద్ర మంత్రి శ్రీ ఎ. సి. జార్జి ప్రకటన

బెంగుళూరు, జనవరి 20— దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు చెప్పుకోదగినంతగా తగ్గుముఖం కొనసాగుతున్నదని కేంద్ర ఎగుమతులు, సివిల్ సప్లయిస్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నిన్న ఇక్కడి చెప్పారు. అనేక సంవత్సరాల తదుపరి మొదటి సారిగా, ఎక్కడా ఏ వస్తువుల కొరతగాని, ధరల పెరుగుదలగాని లేదని ఆయన అన్నారు.

శ్రీ జార్జి యు.ఎస్.ఐ. విలేకరులతో మాట్లాడుతూ, బారాగాయల ధరలు కూడా దేశవ్యాప్తంగా చెప్పుకోదగినంతగా తగ్గినట్టు తమ మంత్రిత్వశాఖ ఎత్తాలు చేసిన ధరల సమాచార సేకరణ కేంద్రాలు గత 17వ తేదీన ఎంపించిన లెక్కలవివరాలను బట్టి తెలుస్తున్నదని ఆయన అన్నారు.

టాంతావేయా ప్రెసిడెంట్ జూలియస్ నైరేరేలోపాటు శ్రీ జార్జి ఇక్కడికి వచ్చారు. నిత్యావసర వస్తువుల బారర ధరల తగ్గుదల కొనసాగుతూవుంటుంగా, కొంత ధరల సూచికకూడా స్థిరంగా తగ్గుతున్నదని శ్రీ జార్జి తెలియజేశారు

లాంగ్‌స్టార్, అన్నిరకాల వస్త్రాలు వస్త్రోత్పత్తి, పాదరక్షలు, పత్రికా, విద్యుత్, గోధుమల చిల్లరధరలు చెప్పుకోదగినంతగా తగ్గాయన్నారు.

జనవరి 17వ తేదీతో అంతమైన వారంలో కొంత ధరలమీద ధర శాతం తగ్గిందని శ్రీ జార్జి చెప్పారు.

ఏ ఇతర దేశాలకు, ధరల పెరుగుదల ప్రారంభమైన తదుపరి, ధరల నూచికి తగ్గుదలలేదని ఆయన అన్నారు.

ధరలు సవరణల వల్లనికి సంబంధించిన సమాచారం సేకరించే కేంద్రాలు దాదాపు ఎనిచేస్తున్నాయని రోజువారీగా గాని గంటలవారీగా గాని ఆ కేంద్రాలు సమాచారం ఎంపిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు

"వేర్పాటువాదాన్ని 1963 లోనే డి.ఎం.కె. వదులుకున్నది"

శ్రీ రెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 20— వేర్పాటువాదాన్ని 1963 లోనే డి.ఎం.కె. వదిలివేయడమైనదని, అప్పటినుంచి ఇప్పటి వరకూ ఆ వైఖరిలో మార్పేమీ లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. చెంచుదాసరి నిన్న ఇక్కడ ఎలక్ట్రికల్ వారికి చెప్పారు. "పదిరోజుల క్రితం" పార్టీ పదులకొన పదిగాక. వేర్పాటువాదాన్ని వదులుకోవడం ప్రకటనలు చేసిన కార్యకర్తలపై పార్టీ చర్యలు తీసుకొనడం కూడా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

వేర్పాటు వాదాన్ని ఇంతవరకు తన పార్టీ శ్రీ కరుణానిధి అదిలించివుండవలసిందని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి చేసినట్టు చెబుతున్న ప్రకటనకు సమాధానంగా శ్రీ చెంచుదాసరి పైన పేర్కొనినట్టు చెప్పారు.

గుప్తరోగ నివారణ

(Sex SPECIALIST)

నవీన వైజ్ఞానిక విధానంతో

ప్రభుత్వము వారిచే నమోదు కాబడిన భారతదేశంలో మహాప్రసిద్ధి గుప్తరోగ [illegible] ఏకైకమైన గుప్తరోగ నివారణ నిపుణులు మరియు మరియు వైద్యులు మరియు మరియు వైద్యులు పూర్తిగా నిరాశపరచిన వారు మరియు పూర్తిగా నిరాశపరచిన వారు మరియు పూర్తిగా నిరాశపరచిన వారు మరియ

"పాలస్తీనా ప్రజల స్వరాజ్య కాంక్షను గుర్తించాలి"

భద్రతాసంఘంలో ఇండియా విజ్ఞప్తి

న్యూయార్క్, జనవరి 20 — తమ సొంతరాజ్యాన్ని నిర్మించుకొనడానికి పాలస్తీనియన్లకుగల జాతీయపు హక్కులను ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘం గుర్తించాలన్న పాలస్తీనా విమోచన సంస్థ, అరబ్ దేశాల వాదాన్ని నిన్న ఇండియా గట్టిగా బలపరచింది.

పాలస్తీనా సమస్యపై కొనసాగుతున్న చర్చలో పాల్గొంటూ, సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ రికి జైపాల్ పట్టుపడినదేమంటే, పాలస్తీనా విమోచన సంస్థ, అరబ్ దేశాల వాదాన్ని నిన్న ఇండియా బలపరచింది.

పాలస్తీనా సమస్యపై కొనసాగుతున్న చర్చలో పాల్గొంటూ, సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ రికి జైపాల్ పట్టుపడినదేమంటే, పాలస్తీనా విమోచన సంస్థ, అరబ్ దేశాల వాదాన్ని నిన్న ఇండియా గట్టిగా బలపరచింది.

పాలస్తీనా ప్రజలకు న్యాయమైన "ప్రమేయాలు" మాత్రమే తప్ప హక్కులు అనేవి లేవన్న అమెరికా వాదనను శ్రీ జైపాల్ ఖండించారు. సమితి ప్రధాన కార్యదర్శి ప్రజలందరికి సమానమైన హక్కులను కల్పిస్తున్నదని అందుచేత, పాలస్తీనా ప్రజలకు కూడా సమానమైన ప్రతిపత్తి పొందే హక్కుపున్నదని ఆయన స్పష్టం చేశారు.

పాలస్తీనా విమోచనసంస్థ శాంతియుతమైన, న్యాయమైన, గౌరవప్రదమైన పరిష్కారాన్ని అన్వేషించే దృష్టితో భద్రతా సంఘానికి వచ్చింది. ఇది ప్రధానమైన పరిణామమని శ్రీ జైపాల్ పేర్కొన్నారు.

పాలస్తీనా వాదనకు అమెరికా తిరస్కృతి

సొంత రాజ్యాన్ని సంస్థాపించుకొనడానికి తమ ప్రజలకుగల అనుల్లంఘనీయమైన జాతీయ స్వత్వాలను గుర్తించాలని అరబ్ దేశాల మద్దతుతో పాలస్తీనా విమోచన సంస్థ చేసిన వాదాన్ని నిన్న భద్రతా సంఘంలో అమెరికా తిరస్కరించింది.

పాలస్తీనా ప్రజలలోపల ఆ ప్రాంతంలోని ప్రజలందరి "న్యాయమైన ప్రయోజనాలను" పరిశీలనలోకి తీసికోవాలని కోరే భద్రతా సంఘపు పూర్వ తీర్మానాలకు మాత్రమే తాము కట్టుబడి వుండగలమని శ్రీ మెయినిహన్ స్పష్టం చేశారు. యాలు గైకొన్నది.



బ్యాడ్మింటన్‌లో జరిగిన అఖిల భారత గ్రామీణ క్రీడోత్సవాలలో బాలుర బాస్కెట్ బాల్ పోటీలలో రజత పతకాన్ని గెలుచుకొన్న ఆంధ్రజట్టు: కూర్చున్నవారు: ఎడమనుంచి కుడికి శ్రీ ఎస్. రామకృష్ణ (బ్యాస్కెట్ బాల్ కోచ్), ఎ. ఎస్. వి. ప్రసాద్, (ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి కార్యదర్శి) శివకుమార్‌లాల్ (క్రీడామండలి గౌరవ కోశాధికారి), రాజానరసింహారావు (క్రీడా మండలి సభ్యుడు), జి. భూషణరావు (కెప్టెన్), నిలబడిన వారు: ఎడమనుంచి కుడికి: టి సీతారామ్, వి. పరశురాములు ఎం. సాంబశివరావు, జి. శివనారాయణరెడ్డి, కె. యాదగిరి జి యజ్ఞనారాయణ, సి. వంపత్, ఆర్. ఉపేందర్ రెడ్డి, వి. రామన్న

పన్నులవ్యవస్థను హేతుబద్ధం చేసే అవకాశాలు: లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 19— పన్నులు విధించే అవకాశాలను తగ్గించే లక్ష్యంతో ప్రస్తుత పన్నుల వ్యవస్థను హేతుబద్ధం చేసే అవకాశాలు లేవనడానికి నేడు లోకసభలో రెవిన్యూ మంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ ప్రకటించారు.

పన్నుల వ్యవస్థను హేతుబద్ధం చేసే కృషిలో ఆర్థిక మంత్రిత్వశాఖ పనిచేస్తూ వుంది. వచ్చే బడ్జెట్‌లో తన కృషి కనిపిస్తుందని అన్నారు.

గుప్తసంపద ఆదాయం వర్తింపు ప్రకటన ఆర్డినెన్సుకు బదులుగా ప్రవేశపెట్టిన బిల్లుపై మూడుగంటలపాటు చర్చ జరిగింది చర్చకు సమాధానమిస్తూ అలా అన్నారు

వామపక్ష లక్ష్యాల సాధనకు పన్నులను పెంచడంవల్లగాని తగ్గించడంవల్లగాని హేతుబద్ధం చేసినట్లు కాదని, సామాజిక ఆర్థిక అసమానతలను తొలగించడం అన్నది అత్యంత జటిలమైన సమస్య అని శ్రీ ముఖర్జీ అన్నారు

బిల్లుకు ఆమోదం

సభలో చర్చకు మంత్రి శ్రీ ముఖర్జీ జవాబిచ్చిన అనంతరం బిల్లును సభ ఆమోదించింది.

చస్నాలా కార్మిక కుటుంబాలకు సంపూర్ణ సహాయం

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 19— చస్నాలా గనిలో చిక్కుకొనిపోయిన కార్మికుల పిల్లలకు విద్యా సౌకర్యాలు, వివాహాలు చేయడానికి వీలుగా ఇన్సూరెన్స్, కుటుంబ పట్టాలకు శాశ్వతంగా పెన్షన్ మున్నగు సవి ఎక్స్‌గ్రేషియా కాక అదనంగా ఎదుత్వం తలపెట్టిన పథకాలు చర్చలో కొన్ని అని. శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు

ధన్బాద్ గని దుర్ఘటనపై ప్రత్యేకంగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన అలా అన్నారు.

"ధన్బాద్ దుర్ఘటన ప్రభుత్వం కన్నులు తెరిపించింది. సహాయ కార్యక్రమాలు ఎప్పటికి ఎటిమం చేయవలసి వుంది ముందు జాగ్రత్త చర్యలను మరింత కఠినంగా అమలుపర్చాలి" అని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

లోపాత కార్మిక మంత్రి శ్రీ రమ నాథరెడ్డి చర్చలో జోక్యం చేసుకొని ప్రమాదాలకుగురైన కార్మికులకు మరింత లాభం కలగచేసేందుకు కార్మికుల నష్ట పరిహార చట్టాన్ని సవరిస్తున్నట్లు ప్రకటించారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన ప్రయోగం

బెంగుళూర్, జనవరి 19— దేశంలో మారుమూల ప్రాంతాలలోని పేదరికపు అంచులకు చెందిన పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించే లక్ష్యంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంవత్సరం 50 టీచర్‌గార్డెన్ స్కూల్స్ ప్రారంభించడానికి పథకం రూపొందించింది.

ఈ విషయాన్ని బ్యాంక్ చైర్మన్ శ్రీ ఆర్. ఎస్. మణి పత్రికా సమావేశంలో ప్రకటించారు

ఈ పాఠశాలలు దేశంలోని పిల్లలకు తర్ఫీదు చేసి బ్యాంక్ ఉద్యోగులు గ్రామాలలో నివసించడానికి అవకాశం కల్పిస్తుందని, బ్యాంక్ అధ్యక్షుడు తన పాఠశాలలలో పిల్లలకు చదవడానికి స్వీకరిస్తారు.

విశాఖలో వెయ్యి బస్తాల సిమెంట్ స్వాధీనం

విశాఖపట్టణం, జనవరి 19— విజిలెన్స్ సెల్ అధికారులు నిన్నరాత్రి స్థానిక వర్తకుని నుంచి వెయ్యిబస్తాల సిమెంట్ స్వాధీనం చేసుకొన్నారు.

ఆ వర్తకుని వద్ద మోసపు కాగితాలు కలవని లైసెన్సు గడువుముగిసిన తేదీ వాడ కూడా సిమెంట్ స్టాకు వుంచుకొన్నట్లు అధికారులు అన్నారు.

నేపాల్ ప్రధాని తులసిగిరితో చవాన్ చర్చలు

ఖట్మండూ, జనవరి 20— నిన్న ఇక్కడకు వచ్చిన విదేశ వ్యవహారాల శాఖ మంత్రి దాక్టరు తులసిగిరితోను, విదేశాంగ మంత్రి శ్రీ కృష్ణరావ్ అర్యల్‌లతోను తర్చలు జరిపారు. ఈ చర్చలు మంచి ఫలితాలను దారితీస్తాయని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ చవాన్ శ్రీ అర్యల్‌తో జరిపిన చర్చలు స్నేహపూర్వకంగాను సౌహార్దపూర్వకంగాను వున్నాయి. ద్విపక్ష సంబంధాలకు, కొన్ని నిర్దిష్ట సమస్యలకు, సహకారానికి సంబంధించిన కొన్ని నిర్దిష్ట విషయాలపైన ఈ చర్చలు జరిగాయి.

శ్రీ అర్యల్‌తో జరిపిన చర్చలలో [illegible] అనేక దేశాల [illegible] సంబంధించిన విషయాలు వచ్చాయి.

[illegible] తులసిగిరితో శ్రీ చవాన్ [illegible] చర్చలు జరిపారు. [illegible] చర్చలు ఉభయ పక్షాలకు మంచి ఫలితాలను దారి తీస్తాయని శ్రీ చవాన్ వర్ణించారు.

చర్చలవల్ల ఉభయ దేశాల స్నేహ సంబంధాలను తప్పనిసరిగా పెరుగుతుస్తాయని దాక్టరు గిరి అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తరపున, భారతదేశం సందర్శించవలసిందిగా దాక్టరు గిరిని తాను ఆహ్వానించినట్లు శ్రీ చవాన్ తెలియజేయగా, మార్చి నెలలో తాను న్యూఢిల్లీ సందర్శించగలనని దాక్టరు గిరి చెప్పారు.

ఉల్చి గ్రామంలో కనుమ పండుగ వేడుకలు

ఒంగోలు, జనవరి 20— ఇక్కడికి సుమారు 10 మైళ్ళ దూరానవున్న ఉల్చి గ్రామంలో ఇటీవల కనుమ పండుగ వేడుకల సందర్భంగా పశు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనంలో పరిసర గ్రామాలకు చెందిన 244 పశువులను ప్రదర్శనకు వుంచారు. వీటిలో 144 పశువులు ఒంగోలు జాతికి చెందినవి

పశు ప్రదర్శనానికి ముందు గోపూజ జరిగింది. ఈ వేడుకలను ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ దంపతులు డి ఆర్ ఓ శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, సబ్ కలెక్టరు శ్రీ వి ఎస్. సంపత్ తదితర అధికారులు హాజరయ్యారు. జిల్లా కలెక్టరు శ్రీ స్వామినాథన్ పశువుల ప్రదర్శనల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

ఇండియా, నేపాల్ మధ్య అపోహల సృష్టికి యత్నాలు

—శ్రీ చవాన్ హెచ్చరిక

ఖట్మండూ జనవరి 19— ఇండియా, నేపాల్ మధ్య అపోహలను, అవిశ్వాసాన్ని సృష్టించడానికి నిరంతరంగా కృషి చేస్తున్నశక్తులు ఎత్తుగడలను ఉభయదేశాలు భగ్నం చేయాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ పేర్కొన్నారు.

చిత్తశుద్ధితో, నిరంతర అప్రమత్తతతో వ్యవహరించడంవల్ల ఈ యత్నాలను భగ్నం చేయడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

నేపాల్ విదేశాంగ మంత్రి కృష్ణరావ్ అర్యల్ తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు. ఇండియా, నేపాల్ సంబంధాలు విస్తృతమైనవి పంక్షిష్టమైనవి. గాఢమైనవి అని ఆయన అభివర్ణించి, ఇటువంటి సంబంధాలకు భంగం కలుగకుండా వుండాలంటే ఉభయ దేశాలు మెలకువతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

ప్రపంచ దేశాలపై తమ ప్రాబల్యాన్ని వృద్ధి చేసుకుంటూ, తమ ప్రయోజనాలు, ఆశయాల దృష్టితో ప్రపంచాన్ని తీర్చిదిద్దాలన్న భ్రమతో 20వ శతాబ్దపు అరుదు పాదంలో కూడా కొన్ని అగ్రరాజ్యాలు ప్రవర్తించడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

చిన్న రాజ్యాలు కూడా నిర్భీతిగా ప్రవర్తించగలిగే ప్రపంచ శాంతిని నారాయణమే ఇండియా లక్ష్యమని. అటువంటి శాంతియుత వాతావరణంలో అన్ని దేశాలు మానవాళి అభ్యున్నతికి సోదరభావంతో కృషి చేయగలిగాయని ఆయన అన్నారు.

దేశాల విస్తీర్ణం, ఆర్థికస్థాయి, సైనిక బలం అన్నవాటి ప్రసక్తిలేకుండా అన్ని దేశాలు సమాన ప్రతిపత్తితో మనగలిగే నీతి ఏర్పడాలన్నదే ఇండియా అభిమతమని, అందువల్లనే ఇండియా, నేపాల్‌ల మధ్య సహకారం, పరస్పరాధారిత్వం ఉభయదేశాల అభ్యున్నతికి కీలకమని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

కాంగ్రెసులో విలీనానికి నేషనల్ కాన్ఫరెన్స్ ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 19— రాష్ట్ర విస్తృత ప్రయోజనాలకోసం కాంగ్రెసు పార్టీలో విలీనం కావాలని నేషనల్ కాన్ఫరెన్స్ గౌరవంగా వాంఛిస్తున్నట్లు కాశ్మీర్ ముఖ్యమంత్రి అబ్దుల్లా ప్రకటించారు.

ఆయన నేడిక్కడ విలేకరులు సమావేశంలో బహిరంగపూర్వకమైన ప్రకటనలో అలా పేర్కొన్నారు.

కాశ్మీర్ హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, జనవరి 19— జమ్ము-కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్వంత్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన కారణంగా, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి మహమ్మద్ రఫీయుద్దీన్ అహమద్ అన్సారీని జమ్ము-కాశ్మీర్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు.

మెహబూబ్‌నగరం జిల్లాలో అత్యధికంగా డిక్లరేషన్లు

హైదరాబాద్, జనవరి 20— కనీసాల పరిమితిచట్టం క్రింద తమకుగల భూముల వివరాలను రాష్ట్రానికి తెలియజేసిన ఎక్కువ మంది ప్రకటించిన పునత మహబూబ్ నగర జిల్లాకు దక్కింది.

మొత్తం 42 వేల 57 డిక్లరేషన్లు దాఖలుకాగా అందులో 511 డిక్లరేషన్లు ఇతర జిల్లాల వారివి.

మొత్తం 42 వేల 57 డిక్లరేషన్లలో 12 వేల 15 కేసులను పరిశీలించి అయిదు వేల 611 డిక్లరేషన్లపై ప్రభుత్వం నిర్ణయాలు గైకొన్నది.

పంచాయతీలపన్నులవసూలు గ్రామోద్యోగులకు అప్పగింత

—మంత్రి శ్రీ లక్ష్మణదాసు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 20— పంచాయతీ పన్నుల వసూలు బాధ్యతను కమిషనర్ ప్రాతపదికపై గ్రామోద్యోగులకు అప్పగించడంపై పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు వెల్లడించారు.

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోగల జగ్గాపురంలో పంచాయతీ కార్యాలయ భవనానికి మంత్రి నిన్న ప్రారంభోత్సవం చేస్తూ, ఇందుకు అనుగుణంగా వచ్చే అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రతిపాదించనున్నట్లు తెలియజేశారు.

జిలా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన శాఖ ఎమ్మెల్యేకి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించనున్నట్టు ఆయన చెప్పారు.

పంచాయతీ కార్యక్రమాలు చేపట్టడానికి గ్రామ పంచాయతీలు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడకుండా వాటి ఆదాయ వనరులను పెంపొందించడానికి ప్రభుత్వం త్వరలో ఒక శాసనం చేయగలదని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

వచ్చే జూన్‌కు ముందుగా గ్రామ పంచాయతీల ఎన్నికలు జరగగలవని ఆయన పేర్కొన్నారు. గ్రామాలపర్యటనలో మరాడుతున్న ప్రతి రెవిన్యూ ఆఫీసర్ ఒక గ్రామాన్ని దత్తతతీసుకోవాలని మంత్రి చెప్పారు.

సిక్కింకు ఎన్నికల చట్టాల వర్తింపు బిల్లు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 19 — దేశంలో అమలులోవున్న ఎన్నికల చట్టాలను సిక్కింకు కూడా వర్తింపచేయడానికి ఉద్దేశించిన బిల్లును నేడు రాజ్యసభ కూడా ఆమోదించింది. 1950-1951 ఎన్నికల చట్టం, ఎన్నికల చట్టాలను సిక్కింకు వర్తింపచేయడం లక్ష్యంగా ఈ బిల్లు ప్రతిపాదన జరిగింది. ఈ బిల్లును లోకసభ గత 12 వ తేదీన ఆమోదించింది.

ఒడిస్సా రాష్ట్రం 1976-77 వార్షిక పద్దులకు మొత్తాన్ని పెంచడానికి పర్మిషన్ యిచ్చినట్లు న్యూఢిల్లీ వార్త.

హైదరాబాద్‌లో పిల్లలకు వ్యాధి నిరోధక ఇంజక్షన్లు

హైదరాబాద్, జనవరి 20—పోలియో, క్షయవ్యాధి, రసూర్యతం నిరోధానికి ఇంజక్షన్లు ఈ దిగువ ప్రాంతాలలో ఇవ్వడానికి శిశు ఆరోగ్య కేంద్రం నిర్ణయించింది.

21 వ తేదీ ఉదయం 9 గంటలనుంచి తిలక్‌నగర్ సెంటర్ కమ్యూనిటీ హాలులో 22వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి కాచిగూడ సెంటర్ బేబిలాండ్ స్కూలులో. 23వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి అంబర్‌పేట సెంటర్ కమ్యూనిటీ హాలు.

ఆరోగ్య కేంద్రాలకు మంత్రి శ్రీ రాజమల్లు ప్రారంభోత్సవం చేస్తారు

తమిళనాడు, పుదుచ్చేరిల ఎన్. సి సి. డైరెక్టరుగా కమొడోర్ గోపాల్‌రావు

మద్రాస్, జనవరి20 — తమిళనాడు, పుదుచ్చేరిల నేషనల్ కేడెట్ కోర్ డైరెక్టరు ఎయిర్ కార్యదర్శులను కమొడోర్ టి జె జున్నన్ కిరిలీ, ఎ.వి.ఎస్ ఎమ్., వద్దనుంచి భారత నౌకాదళంలో ఇంత వరకు పనిచేసిన కమొడోర్ కె వి. గోపాల్‌రావు ఎమ్.వి.సి., ఎ.ఎస్.ఎమ్ విన్న స్వీకరించారు కమొడోర్ టి. జె. జున్నన్ కిరిలీ ఉద్యోగ విరమణ చేశారు

మద్రాస్‌లోని ప్రెసిడెన్సీ కాలేజినుంచి పట్టభద్రులయిన తర్వాత కమొడోర్ రావు 1950లో భారత నౌకాదళంలో నియమితులయారు 1971 లో కరాచీ పోర్టు మీద జరిగిన దాడిలో నాయకత్వం వహించడంలో ప్రదర్శించిన ధైర్య సాహసాలకు గుర్తింపుగా ఆయనకు ఎమ్. వి. సి. లభించింది

కమొడోర్ రావు వివిధ పదవులలో పనిచేశారు.

మద్రాస్‌కు రాక ముందు ఆయన విశాఖపట్టణంలో ఇన్‌చార్జి నేవల్ ఆఫీసరుగాను, నెల్లూరు జిల్లాలో విశాఖపట్టణం కమాండింగ్ ఆఫీసరుగాను ఆయన పనిచేశారు

సల్లూరుజిలా గ్రామంలో కొట్లాట: ఒకని దుర్మరణం

హైదరాబాద్, జనవరి 20 — నల్లొండ జిల్లా పేజయవురికి సమీప గ్రామం ఉటుబాడులో గీత ఎనిమిదవ రోజు శనివారం జరిగిన తగాదాలో ఒక వ్యక్తి మరణించినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ నెల 15 వ తేదీన ఇతిన వరపట్యం ఇంటికి తిరిగివస్తూ వుండగా కాటేతోటలో కొందరు దాడిచేసినట్లు ఆ వ్యక్తి 17 వ తేదీన మరణించినట్లు తెలుస్తున్నది.

త్యాగరాజస్వామి అరాధనోత్సవాలు: ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్, జనవరి 20 — త్యాగరాజ స్వామి అరాధనోత్సవాలు రాష్ట్రం లోని ఎనిమిది సంగీత నృత్యకళాశాలలు సమీపతరిలో రేపు జరపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆయా కళాశాలలో నివసించే ప్రజలు త్యాగరాజ సంగీతఉత్సవాలలో అధికంగా పాల్గొనడానికి వీలుగా ఎర్పాటు చేయాలని కూడా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్సుకు ఉత్తర్వులు పంపినట్లు సాంఘిక సంక్షేమం సాంస్కృతిక పథకాల మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి తెలియజేశారు.

కౌన్సిల్‌కు శ్రీ మార్పు బాలకృష్ణమ్మ ఎన్నిక ధృవీకరణ

హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 20— ఉత్తర సర్కారు జిల్లా నిడదవోలు నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ప్రతినిధిగా శ్రీ చిర్రు బాల కృష్ణమ్మ ఎన్నికను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. మారయ్యరావు నేడు ధృవీకరించారు.

1974 జూలై 7 వ తేదీన జరిగిన ఎన్నికలో ఓడిపోయిన శ్రీ యు. ఎ. నరసింహం ఎన్నిక విచిత్రమని న్యాయమూర్తి కొట్టివేశారు.

రెండుసార్లు ఓట్లులెక్కడం. మాడుపేర్లలో ఓటులేయడం జరిగినదన్న విచిత్ర వాదనను కోర్టు త్రోసిపుచ్చింది.

బర్మాషెల్ జాతీయం బిలుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 20— బర్మాషెల్ కంపెనీ రిఫైనరీ ఎంపికీ వ్యవస్థను జాతీయం చేయడానికి ఉద్దేశించిన బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది ఈ బిల్లును లోకసభ గత వారంలో ఆమోదించింది.

ఈ బిల్లులో సూచించబడిన నష్ట పరిహారం ఎక్కువని, బహుళజాతి సంస్థల పట్ల ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని శ్రీ భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) శ్రీ పరిల్ కుమార్ గంగూలీ చేసిన ఆరోపణలు కొట్టివేసి బిల్లుపై జరిగిన చర్చకు జవాబిస్తూ మంత్రి శ్రీ మాలవీయ ఖండించారు.

నష్టపరిహారంగా న్యాయంగా ఉండవలసినంతగానే ఉన్నదని ఆయన అన్నారు.

తమిళనాడు గవర్నరు నేడే హైదరాబాద్ రాక

హైదరాబాద్, జనవరి 20— తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా రేపే నుంచి రేపు ఇక్కడికి వస్తారని అధికార ప్రకటన ఒకటి తెలుపుతున్నది మర్నాడు ఆయన ఇక్కడినుంచి బెంగుళూరు వెడతారు.

సవరణ

"హెవీ ఎలక్ట్రికల్స్‌లో ముగ్గురు సీనియర్ ఉద్యోగుల తొలగింపు" అనే శీర్షిక క్రింద 20-1-76 నేటి "ఆంధ్రజ్యోతి" మూడవ పేజీలో ప్రచురించిన వార్తలో పొరపాటు జరిగినందుకు చింతిస్తున్నాము. తొలగించబడిన ఉద్యోగులు భారత హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థకు కాక భారత ఎలక్ట్రికల్స్ కార్పొరేషన్‌కు చెందిన వారుగా చదువుకోవలసినది మనవి.

—ఎడిటర్-

ఐస్‌లెండ్‌నుంచి బ్రిటిష్ యుద్ధనౌకల ఉపసంహరణ

లివర్పూల్, జనవరి 20— ఐస్‌లెండ్ సమీప జలాలనుంచి బ్రిటిష్ యుద్ధ నౌకలను ఉపసంహరించుకొని, ఉభయ దేశాల మధ్య చేపల పట్టుకునే హక్కుల విషయమై వివాదం చెలరేగి, యుద్ధానికి దారి తీసిన వివాదాలు గురించి ప్రధాని విల్సన్‌తో చర్చలు జరిపే నిమిత్తం లండన్‌కు బయలుదేరిన ఐస్‌లాండ్ ప్రధాని గెర్హార్డ్ గ్రిమ్‌సన్‌ను ఆహ్వానించనున్నట్లు నిన్నరాత్రి బ్రిటిష్ విదేశాంగ మంత్రి జేమ్స్ కల్లహన్ ప్రకటించారు.

26 న హైదరాబాద్‌లో కవి సమ్మేళనం

హైదరాబాద్, జనవరి 20—20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రజలోకించే కవి సమ్మేళనాన్ని అఖిలభారత తెలుగు రచయితల సంఘం 26 వ తేదీన ఏర్పాటు చేసింది.

రవీంద్ర భారతిలో సాయంత్రం నాలుగంటలకు ప్రారంభమయ్యే ఈ కవి సమ్మేళనానికి ముఖ్యమంత్రి శ్రీ పెంగల రావు ముఖ్యఅతిథిగా వచ్చి కవులను సన్మానిస్తారు.

శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు.

జపాన్‌లో బ్యాంకి రిజర్వు నిధుల రగ్గింపు

టోక్యో, జనవరి 20— జపాన్‌లో నానాటికీ దిగజారుతున్న ఆర్థిక పరిస్థితిని చక్కబరచే లక్ష్యంతో సోమవారం ఒకటవ తేదీనుంచి బ్యాంకి డిపాజిట్లతో దాదాపుగా వుంచే రిజర్వు నిధులను తగ్గించడానికి నేడు జపాన్ బ్యాంకి నిర్ణయించింది.

మొత్తం ఎడు మృతదేహాలు కనుగొన్న వైనం

ధన్‌బాద్, జనవరి 20— గత పంచత్సరం డిసెంబరు 27వ తేదీనుంచి గనిలో చిక్కుకుపోయిన 375 మందికార్మికులలో ఎనుగురి మృతదేహాలు నిన్నటివరకు కనుగొన్నట్లు గనుల భద్రతా శాఖ డైరెక్టరు జనరల్ శ్రీ ఎస్. ఎస్. ప్రసాద్ గత రాత్రి తెలియజేశారు.

గుర్తించిన మహ్మద్ ఇస్లామ్, కాలీ బాబు మృతదేహాలను ఇంతవరకు బయటకు తీసుకువచ్చి, పోలీసులకు అప్పగించారు మిగిలిన మృత దేహాలను బయటకు తీసుకువచ్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

రెండవ నెంబరు గొయ్యి నుంచి రెండు పంపులను ఉపసంహరించి, రక్షణ బృందాలు సురక్షంగా తిరగడానికి వీలుగా రెండవ కేజీలో ఎర్పాటుచేస్తున్నట్లు మొదటి గొయ్యివద్ద మూడు రెస్క్యూ పంపులతో పాటు అయిదు పంపులు పని చేస్తున్నట్లు శ్రీ ప్రసాద్ చెప్పారు. గనిలో నీటిమట్టం 175 మీటర్ల లోతులో నిలబడి వుందని ఆయన తెలియజేశారు.

మరో మృతదేహాన్ని బాగా గనిలో నుంచి బయటకు తీసుకువచ్చారు కాని, గుర్తించనందున దహనక్రియలకు అప్పగించారు

శ్రీ దావిలాల ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జనవరి 20— రాష్ట్ర అధికార భాష గురించి కేంద్ర ప్రభుత్వ అధికార భాష కమిషన్ అధికారులతోను, హోం మంత్రిత్వశాఖ అధికారులతోను, న్యాయశాఖ అధికారులతోను చర్చించడానికి రాష్ట్ర అధికారభాష కమిషన్ చైర్మన్ శ్రీ దావిలాల గోపాలకృష్ణయ్య ఢిల్లీ వెళ్ళారు.

లెబనాన్ సమస్యపై శిఖరాగ్ర సభ: ఆరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి సూచన

కయిరో, జనవరి 19— లెబనాన్ పరిస్థితిపై చర్చకు అరబ్ దేశాల శిఖరాగ్ర సభ జరపాలని అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ రియాద్ నేడు ప్రతిపాదించారు.

ఆయన విలేకరులతో ఇలా అన్నారు: "లెబనాన్‌కు, పాలస్తీనా ప్రజలకు వివాదాన్ని ప్రమాదం బాటిల్లకుండా పరిరక్షించడానికి అరబ్ దేశాల శిఖరాగ్ర సభ తప్ప మరొక మార్గంలేదు.

"అశాంతి పరిణామాల వల్ల లెబనాన్‌లో ఇజ్రాయెల్ జోక్యాన్ని కూడా నివారించవచ్చు ఇజ్రాయెల్ జోక్యం చేసుకొంటే మొత్తం అరబ్ జాతికి "ప్రమాదం" అని రియాద్ అన్నారు.

ప్రధాని మంత్రి రషీద్ కరామీ రాజీనామా చేయడం లెబనాన్‌లో పరిస్థితి మరింత తీవ్రంగా పరిణమించిందనడానికి నిదర్శనమని ఆయన అన్నారు

శిఖరాగ్రసభ కావాలని అరబ్ దేశాలు గాని, కొన్ని దేశాలుగాని కలసి కోరడమే సమావేశం ఎర్పాటుకు ఉత్తమమైన మార్గమని ఆయన సూచించారు.

లెబనాన్‌ను స్వతంత్ర దేశంగా వుంచడానికి, పాలస్తీనా ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడానికి, ఇజ్రాయెల్ జోక్యాన్ని నివారించడానికి శిఖరాగ్ర సభ సర్వత్రా ఆమోదించే నియమావళిని రూపొందించాలని కూడా రియాద్ పేర్కొన్నారు

విజయవాడలో జీవిత భీమా డైరెక్టరేట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— ప్రభుత్వోద్యోగులందరు జీవిత భీమా పథకంలో చేరేందుకు వీలుగా విజయవాడ, కర్నూలు, వరంగల్లు హైదరాబాద్ [illegible] కార్యాలయాలను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ నిడదవోలు రంగారెడ్డి నేడు స్టేట్ ఇన్సూరెన్స్ డిపార్ట్‌మెంట్స్ వార్షిక నివేదిక ప్రారంభిస్తూ ప్రభుత్వ నిర్ణయం ప్రకటించారు.

ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ భీమా సంస్థలో పదవు పెట్టుకొన్న డబ్బుతో "ఒక ఇంటిని సొంతం చేసుకోండి" అనే పథకాన్ని ప్రారంభించాలన్న సూచనను ఆర్థిక మంత్రి చేశారు.

ఈ పథకం ప్రభుత్వోద్యోగులతోపాటు జిల్లా పరిషత్ ఉద్యోగులకుకూడా వర్తించాలని ఆర్థిక మంత్రి సూచించారు.

గృహ నిర్మాణాశాఖ మంత్రిగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక సొంత ఇల్లు ఏర్పాటు చేయాలన్న వాంఛ కలదని ఆయన అన్నారు.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

పటమట గ్రామపంచాయతీ కార్యాలయము
తేది 20-1-76

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా పటమట గ్రామపంచాయతీ తాలూకా ఈ క్రింది పనిచేయుటకు సీల్డు టెండరు పిలువబడినది. 31-1-76 సాయంత్రము 5-00 గంటలవరకు ఈ క్రింది సంతకము చేసిన వారిచే తీసికొనబడి అదే రోజున హాజరయిన టెండరుదారుల సమక్షమున సాయంత్రము 3 30 గంటలకు తెరువబడును. దీపాజిట్లు చెల్లించవని టెండరులు అంగీకరించబడవు.

పని వివరము: పటమటలో "పాత పోస్టులు కాలనీలో 9" ఎర్కాడువారి ప్రజలకు నిర్మించుట.

ఎస్టిమేటు: రు. 33000.00
డిపాజిట్టు: రు. 1650 00

(సం) డి. వి. సింహాచలరావు,
కార్యనిర్వహణాధికారి,
పటమట పంచాయతీ

శ్రీ దివాకరన్ మృతికి కేరళ గవర్నర్ సంతాపం

త్రివ

వ్యవసాయ, చేనేత కార్మికులకు ఉద్యోగుల పింఛనూ పథకం వర్తింపు: నెల్లూరులో శ్రీ అంజయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జనవరి 20— రాష్ట్రంలో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులకు 30 లక్షల మంది చేనేత కార్మికులకు కూడా ఉద్యోగుల పింఛనూ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య మొన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక పారిశ్రామికవాడలో ఏడు లక్షల రూపాయలతో నిర్మించనున్న ఉద్యోగుల పింఛనూ ఆస్పత్రికి శంకుస్థాపన కార్మిక మంత్రి శ్రీ కె. వి. రమణారెడ్డి శంకుస్థాపన జరిగిన సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ అంజయ్య పై విధంగా చెప్పారు.

వ్యవసాయ, చేనేత కార్మికులకు ఉద్యోగుల పింఛనూ పథకాన్ని వర్తింపజేయడంలో మరి అయిదేడుగురు ఆయా పేద వైద్య పట్టభద్రులకు ఉద్యోగాలు లభించగలవని మంత్రి శ్రీ అంజయ్య తెలియజేశారు.

గనులలో పనిచేసే ఉద్యోగులందరూ నిర్బంధంగా వైద్య పరీక్ష చేయించుకోవాలని తాను కోరదల్చుకున్నట్లు అయన పేర్కొన్నారు.

ఈ అస్పత్రి భవనానికి శంకుస్థాపన జరిగిన సందర్భంలో శ్రీ రమణారెడ్డి ప్రసంగిస్తూ పని సరకలలో నిర్మించబడ్డ ఈ ఆస్పత్రి వెయ్యి మంది పారిశ్రామిక కార్మికుల అవసరాలను తీర్చగలదని చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రసంగిస్తూ ముగ్గురు సభలు లభించే ప్రశ్నలలో ఎర్రిపాలెం నెల కొల్పడం వాంఛనీయమని అన్నారు.

సభలో ముఖ్య అతిథిగావచ్చిన రాష్ట్ర అటెండర్ల సంఘపు శ్రీ ఆర్. దామోదరరెడ్డి ప్రసంగిస్తూ నెల్లూరు జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఎక్కువమందిని లక్షలించే సమయం కేంద్ర ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు.

ఉద్యోగుల పింఛనుపథకం వెలకడు-జనరల్ శ్రీ టి. ఎ. ఎస్. లక్ష్మీనారాయణ్ ప్రసంగిస్తూ ఉద్యోగుల పింఛనుపథకం క్రింద ఇప్పటికి రెండువేల్ల మంది పారిశ్రామిక కార్మికులు అవుతారని, వీరిసంఖ్య రానున్న అయిదేళ్ళలో లక్షించు కాగలదని వెల్లడించారు.

నెల్లూరు జిల్లా ఎర్రిపాలెం పోలులో జరిగిన సభలో ఎర్రిపాలెం నియోజకవర్గపు సభలను పంచి పెడుతున్న అంజయ్య. స్వీకరిస్తున్న శ్రీ రెడ్డి పురుషోత్తమరెడ్డి. కేంద్ర. రాష్ట్ర కార్మిక మంత్రులు శ్రీ కె. వి. రమణారెడ్డి. శ్రీ టి. అంజయ్య పాల్గొన్నారు

ఎర్రిపాలెం నియోజకవర్గానికి ఋణాల పంపిణీ

మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌చే

పల్లాంపు, జనవరి 20— పల్లాంపు జిల్లా సర్కిల్ గ్రామంలో పాడిపశువులు, గొర్రెలు కొనుగోలుకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన తరగతులకు చెందిన 34 మందికి 84 వేల రూపాయల మేరకు ఋణాలు పంపిణీ చేశారు.

ఈ పథకాన్ని నెల్లూరు జిల్లాలో అభివృద్ధి సంస్థ, జిల్లా స్థాయి షెడ్యూల్డు కులాల సర్వీసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్తంగా ప్రారంభించగా హైదరాబాద్ స్టేట్ బ్యాంకు సహకార బ్యాంకు సహకారంతో అమలు చేయబడింది. పశుసంవర్ధక శాఖ సభ్యులు కుమారి ఎం. కమలమ్మ అధ్యక్షత వహించారు. ఇటీవల వర్గాల వారికి ఉదారంగా ఋణాలు మంజూరు చేయగలమని హైదరాబాద్ స్టేట్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ విద్యాసాగర్ చెప్పారు.

మంత్రి అంతకు ముందు కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగించారు. సర్కిల్ షెడ్యూల్డు కులాల బాలుర హాస్టల్ సందర్శించారు.

సర్కిల్‌లో షెడ్యూల్డ్ కులాలవారికి ఋణాల పంపిణీ

మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌చే

పల్లాంపు, జనవరి 20— పల్లాంపు జిల్లా సర్కిల్ గ్రామంలో పాడిపశువులు, గొర్రెలు కొనుగోలుకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల షెడ్యూల్డు కులాలకు, వెనుకబడిన తరగతులకు చెందిన 34 మందికి 84 వేల రూపాయల మేరకు ఋణాలు పంపిణీ చేశారు.

ఈ పథకాన్ని నెల్లూరు జిల్లాలో అభివృద్ధి సంస్థ, జిల్లా స్థాయి షెడ్యూల్డు కులాల సర్వీసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్తంగా ప్రారంభించగా హైదరాబాద్ స్టేట్ బ్యాంకు సహకార బ్యాంకు సహకారంతో అమలు చేయబడింది. పశుసంవర్ధక శాఖ సభ్యులు కుమారి ఎం. కమలమ్మ అధ్యక్షత వహించారు. ఇటీవల వర్గాల వారికి ఉదారంగా ఋణాలు మంజూరు చేయగలమని హైదరాబాద్ స్టేట్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ విద్యాసాగర్ చెప్పారు.

మంత్రి అంతకు ముందు కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగించారు. సర్కిల్ షెడ్యూల్డు కులాల బాలుర హాస్టల్ సందర్శించారు.

చిన్న కమతాలనుంచి అధిక ప్రయోజనం పొందే నైపుణ్యం

అవసరమని డాక్టర్ కమింగ్స్ ఉద్బోధ

హైదరాబాదు, జనవరి 20— చిన్న చిన్న వ్యవసాయ క్షేత్రాలు ఇంతకాలం పుష్కలంగా వున్నాయి. అయితే ఇలా అధిక ప్రయోజనం పొందాలంటే ఇండియా తనకు కావలసినది అధిక పెట్టుబడి. అవసరమయ్యే సాంకేతిక నైపుణ్యం కాదని, అధిక వామపక్షంగల సాంకేతిక నైపుణ్యమని అంతర్జాతీయ వ్యవసాయ నిపుణుడు, ఇంటర్నేషనల్ క్రాప్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సెమి అరిడ్ ట్రాపిక్స్ రిసెర్చ్‌కు డైరెక్టరు డాక్టరు అర్. డబ్ల్యు. కమ్మింగ్స్ మొన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రీయ వ్యవసాయ ఇంజినీరు సంఘం 14వ వార్షిక సమావేశం సందర్భంగా జరిగిన పీఠిక సమావేశంలో డాక్టరు కమ్మింగ్స్ ప్రసంగిస్తూ, పనిచేసే అహారోత్పత్తికి ఉపయోగపడే ఉట్టు మార్పులకోసం- ఇవాళ పెరుగుదలకు తగ్గట్టు అహారధాన్యాలను ఉత్పత్తి చేసే విధంగా వ్యవసాయ ఇంజినీర్లు ఏమైనా ఒక సలహాను ఏర్పరుస్తూ వున్నారని, ఒక అవకాశం కూడా వారికి లభిస్తున్నదని అన్నారు.

జనాభా పెరుగుదల సమస్య గురించి ఆయన ప్రస్తావించారు. దీనిని నిర్వీర్యపరచడం గురించి, దూసారం వ్యవసాయం కాకుండా నిరోధించడం గురించి, ఆహార ధాన్యాలను భద్రపరచడం గురించి, నిల్వచేయడం గురించి ఇంజినీర్లు అధికశ్రద్ధ వహించడం అవసరమని అయన పేర్కొన్నారు.

మానవదాతికి ముఖ్యమైన ఈ సమస్యలకు పరిష్కారాలు కనుగొనే కృషిలో వ్యవసాయ ఇంజినీర్లు [illegible] పరిచేయాలని డాక్టరు కమ్మింగ్స్ చెప్పారు.

ఎత్తిపోతలలో వచ్చే మార్పులలోనూ అవరోధాలన్నింటిని అధిగమించగలిగితే తేలికగా ప్రజలకు కలవనిదిలో జనరు పండేహం లేదని అయన అన్నారు.

వ్యవసాయంలో యంత్రాల వాడకం గురించి జాతీయ విధానం

వ్యవసాయంలో యంత్రాల వాడకం గురించి జాతీయ విధానం అవసరమని భారతీయ వ్యవసాయ ఇంజినీర్ల సంఘం విజ్ఞప్తిచేసింది.

ఈ సంఘం 14 వ వార్షిక సమావేశం ఇక్కడి రాజేంద్రనగరులో మొన్న ముగిసింది. దేశ పిర్కొనిన జాతీయ విధానాన్ని త్వరగా రూపొందించడం అవసరమని కూడా ఈ సమావేశం సిఫారసు చేసింది.

వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, నీరువంటి ప్రోత్సాహకాలపై కొనసాగుతున్న యంత్రాల వాడకంగురించి జాతీయ విధానం లేదని ఈ సమావేశం పేర్కొన్నది. పరిశీలనగా వనర్లను ఒక సమన్వయముతోనే ఉపయోగించే అవకాశం లేకుండాపోయింది.

ట్రాక్టర్లరకు పెరిగిన పరిశ్రమలో ఇండియా వ్యవసాయంలో యంత్రాలను ఇతోధికంగా ఉపయోగించడానికి తీవ్ర అవరోధం ఏర్పడిందని. ఈ లోపాన్ని సవరించడం అవసరమని మరొక తీర్మానంలో సమావేశం పేర్కొన్నది. ట్రాక్టర్లరకు వాడ లనిన చేరిరకం విత్తనాల దిగుమతిపై ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దుచేసే అంశాన్ని పరిశీలించవలసినదిగా భారత ప్రభుత్వానికి సమావేశం సిఫారసు చేసింది. ఇలా రద్దుచేస్తే ట్రాక్టర్ల ధర 30 శాతం మేరకు 40 శాతం వరకు తగ్గుతుందని తీర్మానంలో వివరించారు.

హైదరాబాద్‌లో నేడు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా 11వ సమావేశం

హైదరాబాద్, జనవరి 20— దేశ రక్షణ మంత్రిత్వ శాఖ సైన్సు సలహాదారు, ఎరిక్సన్ కమ్యూనికేషన్ లిమిటెడ్ ప్రెసిడెంటు శ్రీ కె. ఎస్. రవీంద్రనాథ్ నేటి సాయంత్రం నాల్గవ గంటలకు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా 11 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 600మందికిపైగా ప్రతినిధులు మూడు రోజులు జరిగే ఈ సమావేశానికి హాజరవుతారు.

భద్రాచలంలో ఏకాదశి ఉత్సవం

భక్తరక్షసమ్మేళనం నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జనవరి 20— వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా మొన్న ఇక్కడి వేలాది భక్తులు వైకుంఠ ద్వారా దర్శనం చేసుకొన్నారు. ఏడు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు.

మోటారు బాంబు పేలుడు సమర్పిన హంతకుడొకడు పై శ్రీసీతారామచంద్రుల విగ్రహాలతో తెప్పోత్సవం గోదావరి నది పై జరిగినది

ఈ సంవత్సరం జరిగిన ఉత్సవం కార్యక్రమాలలో శ్రీ దాశరథి రామాచార్యులు శ్రీ రాధాకృష్ణమూర్తి శాస్త్రి నాట్యకళావిదుల బృందం ఆధ్వర్యంలో శ్రీ మంచి ఇళ్యరాజా సంగీత రంగనాథుడు రంగనాథుడు వ్యవహరించారు.

భక్త కవి సమ్మేళనంలో శ్రీయుతులు కొంపల్లి అంజనేయశాస్త్రి రామదాసుగా, తుమ్మల వెంకటరత్నం పోతరాజుగా, ఎలమంచి సుబ్రహ్మణ్యం అన్నమాచార్యులుగా, కొంపాటి వీరరాఘవాచార్యులు కబీరుగా, దివి శివరాములు అక్షిభట్టువారాయణదాసుగా, వేదాంతి సంపత్ కుమారాచార్యులు తుంచిదాసుగా, శ్రీమతి పి. లక్ష్మీ కవయిత్రి మీరాగా పాత్రలను పోషించారు.

ఇట్టి కార్యక్రమాలను భద్రాచల శ్రీ సీతారాముల ఆలయంలో ఆనవాయితీ ఇదే ప్రథమం. ఇందుకు ధర్మకర్తల సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించాలని శ్రీ కబారి ఇంద్రమోహన్ ప్రజలు అభినందించారు.

ఉత్తరాంధ్రలో పాల్గొన్న ప్రముఖులలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ నాథ్ వాగి సూర్యనారాయణరావు కమిషనరు శ్రీ పుచ్చపాటి నారాయణ తెలంగాణ అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు ప్రభృతులు వున్నారు.

అమ్మవారిని కలెక్టరు శ్రీ వి. వి. ఆర్. కె. ప్రసాద్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. సుధీర్బాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ టి. సూర్యయ్య దర్శించారు.

ఈ సంవత్సరం అంటే మహారథి పాల్గొన్న తృతీయ ఆంధ్ర వాగ్గేయకార సమావేశాలు జరిగాయి. ఇందులో శ్రీపతి రుద్రయ్య, ఎం. ఎం. జలకాక్షి, ఎస్. వసుంధర బమూరి ఇందిర, జె. విజయలక్ష్మి, జె. జానకి, రామబుడారి మొదలగువారు పాల్గొన్నారు.

మార్కాపురం సమితిలో రైతులకు 3 లక్షల ఋణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జనవరి 20. ప్రకాశం జిల్లా మార్కాపురం పంచాయతీ సమితి సమ్మేళనం ఇటీవల సమావేశమై 1975-76 సవరించిన బడ్జెట్టు మరియు 1976-77 బడ్జెట్టు అంచనాలను ఆమోదించారు. 1975-76లో మొత్తం రాబడులు రు. 26,22 500లుగా అయ్యి రు 22,78,210 లు 1976-77 లో మొత్తం రాబడులు రు 5 50 420 లు రాగా అయ్యి రు. 22 44 410 లు.

సవరణ బడ్జెట్‌లో రహదారులు రు. 86,200 లు, వైద్య ప్రజారోగ్యాలకు రు. 60,140 లు ఎలుకల నిర్మూలనకు రు. 28,600 లు, మహిళా సంక్షేమానికి ఎనిమిదిలక్షల చిన్న నీటి పనులకు రు. 18 లక్షలు, పాఠశాల సంక్షేమానికి రు. 61,940 లు, ప్రాథమిక విద్యకోసం రు 12,00 500 లు, రైతులకు ఋణాలకు రు 3 12 880 లను చేరు కేటాయించారు

సమావేశానికి సమితి వైస్‌చైర్మన్ శ్రీ కె. టి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం ఎంపీ పరమాణ చేయనున్న సౌకర్యాలు అయినను ఘనంగా సన్మానించి పిర్యాదులు ఇచ్చారు.

సి. డి. ఓ. శ్రీ పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలుగాని పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జనవరి 20—ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా కాకర్ల గ్రామానికి చెందిన ముప్పై వెంకటయ్య అనే 30 సంవత్సరాల యువకుడు తనది మార్కాపురం తాలూకా గొల్లాపురం అని తన పేరు కీరం సుబ్బారావు అని నమ్మించి ఇటీవల గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ గ్రామానికి చెందిన గొపవరపు వెంకట సుబ్బారావు పేరుతో నగల దొంగతనానికి పథకరచన చేసి గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ గ్రామానికి వచ్చి ఎవరూ లేని సమయంలో రాత్రి ఎనిగంటలకు ఇద్దరు దొంగలు వచ్చి తలుపు తట్టగా గొల్లాపురం గ్రామానికి చెందిన పిల్లవాడు తలుపు తీసి తమ పేరు సుబ్బారావు అని చెప్పగా వారు తమ పేరు కీరం వెంకటయ్య అని చెప్పి తమ పేరు తెలియజేసి తమ పేరు సుబ్బారావు అని చెప్పి తలుపు తీయమని అడిగారు. పిల్లవాడు తలుపు తీయగా లోపలికి వచ్చి పిల్లవాడి నోరు నొక్కి కట్టేసి ఇంట్లో వున్న బంగారు నగలు తీసుకొని పారిపోయారు. ఇంట్లో వున్న పిల్లవాడు తప్పించుకొని పారిపోయి పక్కవారికి చెప్పగా వారు వచ్చి చూడగా ఇంట్లో వున్న పిల్లవాడు కట్టేసి వున్నాడు. ఇంట్లో వున్న నగలు కనిపించలేదు. పిల్లవాడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేసి వెలుగాని పట్టివేత జరిపారు.

సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సంస్థకు 42 లక్షలకు పైగా నష్టం

వ్యవసాయ సర్వీసులవల్ల వచ్చినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, జనవరి 20— సహకార రంగంలో రాష్ట్రంలో ప్రథమంగా నెలకొల్పిన వేములవాడ ప్రాజెక్టు కరీంనగర్ జిల్లా సిరిసిల్ల సహకార విద్యుచ్ఛక్తి సంస్థానికి ప్రారంభంనుంచి గత సంవత్సరం మార్చి నెలాఖరువరకు వ్యవసాయ సర్వీసులకు చేసిన విద్యుచ్ఛక్తి సరఫరాలు రు. 42 64 768-98 లనష్టం చేకూరినట్టు, సంస్థ ప్రక్రియ ప్రకారం మొత్తం విద్యుచ్ఛక్తిలో 87 శాతం వ్యవసాయ సర్వీసులకు సరఫరాగా మరొక 78 శాతం రాబడిని మాత్రమే ఇస్తున్నట్టు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో సమర్పించిన సంస్థ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

వ్యవసాయ సర్వీసులకు తక్కువ రేటుకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడమే ఇందుకు కారణమట.

సమితికి భవనం

వేములవాడ, జనవరి 20— సిరిసిల్ల పంచాయతీసమితి నూతన సొంత భవనానికి శంకుస్థాపనను శ్రీ జె. నరసింగరావు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. సభకు సమితి వైస్ ప్రెసిడెంటు శ్రీ వి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

వేములవాడ సమితి సమావేశం

వేములవాడ, జనవరి 20— పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రభుత్వానికి మూల స్తంభంవంటిది. కేవలం నామమాత్రంగా వున్న ఈ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, అర్థిక వనరులను, హక్కు అధికారాలను కల్పించేదువైనది వేములవాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సిహెచ్. విగ్నంతరావు ఇటీవల జరిగిన సమితి తుది సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

శాసనసభ్యులు శ్రీ టి. నరసింగరావు నెలకో సమితి సభ్యునిగా తాము ఇటీవల మహారాష్ట్రలో పర్యటించి అక్కడి పంచాయతీరాజ్ వ్యవస్థలో గమనించిన విశేషాలను వెల్లడించారు. వి. డి. ఓ శ్రీ కె. పుల్లయ్య సమావేశాన్ని పర్యవేక్షించారు.

రవి సమ్మేళనం

వేములవాడ, జనవరి 20— ఇటీవల వేములవాడలో శ్రీ కేదేశ్వరాలయం ప్రాంగణంలో స్థానిక 'కళాధారి' వాహిని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కె. రాజన్న అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు దేవాంతకం రాజేశ్వర్, బొమ్మకట్టు చంద్రమౌళి, ఎస్. బాలరాజు ఎం. రాజన్న, ఎస్. అనంతరాజశర్మ, ఎ. మహేందర్, ఎస్. హరిప్రసాద్, చంద్రగిరి భాస్కర్, పి. రామయ్య, వి. శివకుమార్, వి. మోహన్, కమలాకర్ ప్రభృతులు పాల్గొని కవితాగానం చేశారు. కార్యదర్శి శ్రీ మామిడిపల్లి రాజన్న కృతజ్ఞతతో కార్యక్రమం ముగిసినది.

రాపూర్ – పాదలకూరు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ

మంత్రి శ్రీ అనంచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జనవరి 20— రాపూర్, పొదలకూరు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ఎత్తకొలికి మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో అయన రాపూర్ తాలూకాలో 16 గ్రామాలకు చెందిన 138 మందికి పది లక్షల 33 వేల రూపాయల మేరకు ఋణాల మంజూరు ఎత్తకొలను పంపిణీచేశారు. ఈ ఋణంలో కొంత భాగాన్ని రాపూర్ మామిడి తనిఖా బ్యాంకు అందజేస్తుంది.

పొదలకూరులో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ పి. అప్పనరావు అధ్యక్షత వహించారు.

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ కార్యక్రమం వివరాల గురించి ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ టి. వి. హెచ్. పోచేశ్వర్ మాట్లాడుతూ ఈ పథకాన్ని ఈ జిల్లాలో చేపట్టబడిన ఏడు మండలాలలో ప్రవేశపెట్టామని. రానున్న అయిదేళ్ళలో ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయగలమని తెలియచేశారు.

ఈ జిల్లాలో ఈ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి గురించి ఆంధ్రప్రదేశ్ మామిడి తనిఖా బ్యాంకు ప్రాంతీయ అధికారి శ్రీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని డిసెంబరు నెలలో మే ప్రారంభించినప్పటికి ఇప్పటికి రైతులకు 25 లక్షల రూపాయలు పంపిణీచేసినట్లు తెలియజేశారు.

రాపూర్‌లో జరిగిన సభకు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. అదినారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో డి. డి. ఓ శ్రీ ఎస్. నరసింహారెడ్డి, సింగిల్ విండో బ్యాంకు చైర్మన్ శ్రీ సి. వీర సింహులు ప్రభృతులు ప్రసంగించారు.

అంతకు ముందు పొదలకూరులో జరిగిన సభకు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కొరాని రమణారెడ్డి స్వాగతం చెప్పారు.

సెంట్రల్ బ్యాంకు ఋణంగా ఇచ్చిన 70 వేల రూపాయలను టీవర్సు కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చెందిన 123 మందికి పంపిణీ చేశారు. సభలో జిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ అనం భక్తవత్సల రెడ్డి కూడా ప్రసంగించారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. వెంకట రత్నంనాయుడు కలెక్టరును కలుసుకొని వేడుకనగ పంట పరిగాసండని పరిశీలించి సురెమిషన్ ఇవ్వాలని కోరడం మెమొరాండం సమర్పించారు.

బి. డి. ఓ. శ్రీ పి. పట్టాభిరామయ్య పాల్గొన్న సభకు అధ్యక్షత వహించారు.

వ్యవసాయంలో యంత్రాల వాడకం

రాష్ట్రమంత్రి ఇబ్రహీంఅలీ అన్సారీ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, జనవరి 20 — రాయలసీమ ప్రాంతంలోని అనంతపురంలో పిక్నిక్, విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటుచేయడానికి తగిన ప్రదేశాలను పరిశీలించ వలసినదిగా కర్నూలు పారెస్టు కన్సర్వేటరును, కడప జిల్లా పారెస్టు అధికారులను కోరినట్లు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి మహ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ చెప్పారు.

రెండవ జీవితం నుంచి దూరంగా వెళ్ళి విశ్రాంతి గా కాలక్షేపానికి కేంద్రాలు అవసరమని మంత్రి చెప్పారు

విశ్రాంతి కేంద్రాలు, పిక్నిక్ కేంద్రాల ఏర్పాటును కడప జిల్లాలోని మద్దిమడుగు అటవీ, రాజంపేట తాలూకాలోని లొద్దూరు మీగర అటవీ భాగాల పుటయిని కడపజిల్లా పారెస్టు అధికారి శ్రీనివాసరావు, కర్నూలు పారెస్టు అధికారి రాజంపేట అసిస్టెంట్ కలెక్టరు శ్రీ. కె. గోయలకు మంత్రి శ్రీ అన్సారీ చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశం

మహబూబ్‌నగర్, జనవరి 20— మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎ. ఎస్. ఎస్. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో జిల్లా కలెక్టరు శ్రీ పి. అప్పనరావు, జిల్లా పరిషత్ సి. ఈ. ఓ శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యాశిక్షణ కొనసాగింపుకు కొత్త స్కూల్

వైస్‌ఛాన్సలర్ శ్రీ రాజగోపాల్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 20— విశ్వవిద్యాలయంలో విద్య పూర్తిఅయిన తర్వాత కూడా సాంకేతిక శిక్షణను కొనసాగించే వ్యవస్థ కార్యక్రమాన్ని ఈ సంవత్సరంనుంచి అమలు జరపాలని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ నిర్ణయించింది. ఒకసారి తమ విద్యలను నేర్చుకున్నవారు ఆ యూనివర్సిటీ నిర్ణయించిందని వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్ మొన్న చెప్పారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కౌన్సిల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ఆఫ్ టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్ ఇంజినీరింగ్ కోర్సులను ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ రాజగోపాల్ పైన వివరించిన విషయం ప్రకటించారు.

అయిన తన ప్రసంగం కొనసాగిస్తూ, విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇచ్చేటి టెక్; ఎమ్. టెక్; వంటి మామూలు కోర్సులు సాంకేతిక విద్యలో చాలా చిన్న భాగాలు మాత్రమే నని అన్నారు. కాగా, కొంత లోపంపాటు శిక్షణ ఇచ్చే కోర్సులను ఏర్పాటు చేయడం ద్వారా, ఎక్కువ పనులలోను పాల్గొంటూ పనిచేస్తున్న వారిని విశ్వవిద్యాలయానికి అప్పుడప్పుడు తీసుకువచ్చి వారికి అవసరమని శ్రీ రాజగోపాల్ అన్నారు. మొన్న ప్రారంభించిన కోర్సు కోర్సు, సాంకేతిక విద్యను విస్తృతంచేసే అంశంగురించి విశ్వవిద్యాలయం ఇప్పటికే ఏర్పాటు నిర్ణయాల ప్రకారం ప్రవేశ పెట్టబోయే కోర్సులను ప్రారంభం మాత్రమేనని మరి అయిన పేర్కొన్నారు

హుజూరాబాద్

ఇటీవల కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్మించిన వెయ్యి కళ్ళ ద్వారానికి దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పుచ్చపాటి నారాయణరావు ప్రారంభోత్సవం చేశారు. ట్రస్టీలు అధ్యక్షులు శ్రీ కలంగూరి రామచంద్రారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

హామిల్టన్ క్రికెట్

ఇండియా జట్టుచే ఆరు వికెట్లకు 216 పరుగులు

హామిల్టన్, జనవరి 20— ఉత్తర జిల్లాల క్రికెట్ జట్టుతో జరిగిన ప్రారంభమైన మూడోరోజుల క్రికెట్ పోటీ మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా టీ విరామ సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది.

బోణీ విరామ సమయానికి ఇండియా నాలుగు వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ గవాస్కరు 30 వెంకట్సార్కార్ 21 పరుగులు తీసి ఔటయ్యారు. విశ్వనాథ్ సెంచరీ దక్కక పరుగులకే ఔటయ్యారు.

441 పరుగులకు మహారాష్ట్ర ఆలౌట్

బెంగుళూరు, జనవరి 20— కర్ణాటక, మహారాష్ట్ర జట్టుల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ పోటీలో నేడు మహారాష్ట్ర జట్టు మొదటి ఇన్నింగ్సులో 441 పరుగులకు ఔటయింది.

కర్ణాటక జట్టు మొదటి ఇన్నింగ్సులో 163 పరుగులు చేసింది. మహారాష్ట్ర జట్టులో దూలీప్‌చంద్ర 143 పరుగులు, సోహోనీ 109 పరుగులు చేశారు.

డేవిస్‌కప్ టెన్నిస్‌లో ఇండియాపై న్యూజిలాండ్ విజయం

వెల్లింగ్టన్, జనవరి 20— అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలలో ఇండియాపై న్యూజిలాండ్ 3-2 తేడాతో గెలిచింది.

ఈ పోటీ ఆక్లాండ్‌లో జరిగింది.

కాకినాడలో రాష్ట్ర చదరంగం పోటీలు

శ్రీ అమరేంద్ర ధాంధియాన్ విజేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 20- ఇటీవల భారం రోజులపాటు స్థానిక టౌన్‌హాల్‌లో జరిగిన గోదావరి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన 20 వ ఆంధ్రప్రదేశ్ చదరంగం పోటీలలో గుంటూరుకు చెందిన శ్రీ వి. ఎస్. అమరేంద్రనాథ్ పాయింటులో రాణించి విజేతగా నిలిచాడు రెండవ స్థానం పొందిన శ్రీ ఎం. అమరేంద్ర బాబు మూడవ స్థానం పొందారు.

గుంటూరుకు చెందిన శ్రీ కె. వి. సత్యనారాయణ ఏడవ పాయింటులో ద్వితీయ స్థానం. కాకినాడకు చెందిన శ్రీ పి. రామేశ్వరరావు, శ్రీ కె. ఎం. వి. ఎస్. నరసింహారావు, పిఠాపురానికు చెందిన శ్రీ ఎం. లక్ష్మణరావు తొమ్మిదిన్నర పాయింట్లతో తృతీయస్థానం లభించినది.

పోటీలలో మొత్తం 92 మంది పాల్గొన్నారు

పోటీలలో పాల్గొన్న ఏకైక మహిళ, గుడివాడకు చెందిన శ్రీమతి ఆర్. విజయలక్ష్మికి ప్రత్యేక బహుమతిని ఇచ్చారు.

జిల్లాపతి ప్రదానోత్సవం సభకు జిల్లా చదరంగం ప్రీడారాయుడు సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ డి. వి. రామారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వి. వి. సూర్యనారాయణరావు చదరంగపు చదరంగంపాట లభిస్తుమంటలి సత్యాలు శ్రీమతి వై నాగేశ్వరి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ రామచంద్ర మూవీస్ (కాస్మోపోలిటన్) [illegible] బాగా జరిగాయి

పోటీల నిర్వాహక కార్యదర్శి శ్రీ జి. ర



వినయాంజలి

కొత్తసంవత్సరం వచ్చింది! వస్తూవస్తూ.. **పాడిపంటలు** తెచ్చింది! అందరిలోను కొత్త ఆశలు నింపింది! సంతోషాన్ని చిగిర్చింది! మీ సంతోషాన్ని ఆశీర్వచనంగా నాకందించారు. అపూర్వమైన మీ ఆదరాభిమానాలకు ఉప్పొంగిన హృదయంతో వినయాంజలి ఘటిస్తున్నాను!

నేను సమర్పించిన.. **పండంటికాపురం, దేవుడుచేసినమనుషులు అల్లూరిసీతారామరాజు** చిత్రాలను ఒకదాన్నిమించి మరొకదాన్ని ఆదరించారు! విశేషమైన విజయపరంపర అందజేశారు! ఈ మూడుచిత్రాలు తెలుగు చలనచిత్రచరిత్రలో అవి విడుదలయిన సమయాలకు **రికార్డు** సృష్టించాయి! ఈ మూడింటిలోకూడా ఒకదాన్నిమించిమరొకటి వసూళ్లలో చరిత్ర సృష్టించింది!

ఈ కొత్తసంవత్సరంలో నేను సమర్పించిన **పాడిపంటలు** చిత్రంపట్ల మీరంతా విశేషమైన ఆదరం కనపరచి ఆశించినదానికన్నా మిన్నగా విజయమతం చేశారు! నేను సమర్పించిన పైమూడుచిత్రాలకు **మించిన వసూళ్లతో** ఆంధ్రప్రదేశ్ అంతటా విజయయాత్ర సాగిస్తున్నది! ఈవిజయయాత్రకు కొత్తబాటవేసి నటుడిగా నా మార్గాన్ని సుగమంచేసి... నేను ముందుకి సాగటానికి మరిన్నిమంచిచిత్రాలు సమర్పించడానికి మీరు అందించిన ఉత్సాహానికి, కనపరిచిన ఆదరణకు మరోసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పించుకొంటున్నాను.

మీ
కృష్ణ

2 వ వారం

కృష్ణ సమర్పించు పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్

పాడిపంటలు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: జి. ఆదిశేషగిరిరావు B.Sc. కథ-దర్శకత్వం: వి. చంద్రశేఖరరెడ్డి B.A. స్క్రీన్‌ప్లే: జి. హనుమంతరావు

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: యు. సూర్యనారాయణబాబు

పాటలు: శ్రీపురనేని మహారథి
ఫొటోగ్రఫీ: పుష్పాలగోపీకృష్ణ B.A.(Hons.)
సంగీతం: కె. వి. మహాదేవన్
కూర్పు: కోటారిగోపాలరావు
కళ: కె. రామలింగేశ్వరరావు

THARAKARAMA — తారకరామ ఫిలింస్ — నవభారత్ ఫిలింస్ — శ్రీతారకరామా ఫిలింస్ — ఎన్.సైకె కంబైన్స్

ఈ చిత్రంపై వ్యాఖ్యలనూ, సూచనలనూ కృష్ణ కల్చరల్ అసోసియేషన్, ఫిలిమ్‌నగర్, గుంటూరువారు నిర్వహిస్తున్నారు. ఉత్తమ వ్యాసములకు బహుమతులు ఇస్తారు. ఆ వ్యాసములను మీ చిరునామాకు పంపవలెను.
నేటి రాత్రి గం॥ 9-30 లకు విజయవాడ—హైదరాబాదు వివిధ భారతి కార్యక్రమం లో ఈ చిత్రానికి "అమరగాయకులు" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.